మన క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 104 | బుధవారం 01 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 వెల: 3 రూ/-

## నేటి మాట

పిరికితనం మనిషిని నిర్వీర్యుడ్ని చేస్తుంది, ఆత్మవిశ్వాసం మనిషిని విజయపథం వైపు నడిపిస్తుంది



-స్వామి వివేకానంద

# నాన్ వెజ్ ప్రియులకు షాక్

## వారంరోజులు అమ్మకాలు బంద్




న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): నాన్ వెజ్ ప్రియులకు మున్సిపల్ కమిషనర్ షాకిచ్చారు. వారంరోజులు అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశించారు. నందిగామ పట్టణంలోని చందాపురంలో గత కొన్ని రోజులుగా డయేరియా (అతిసార వ్యాధి) కేసులు పెరుగుతుండటంతో మున్సిపల్ యంత్రాంగం అప్రమత్తమైంది. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని పట్టణ పరిధిలో వారం రోజుల పాటు అన్ని రకాల మాంసం విక్రయాలను నిషేధిస్తూ మున్సిపల్ కమిషనర్ జె. లోవరాజు ఉత్తర్వులు జారీ చేశారు. మున్సిపల్ అధికారుల ఆదేశాల ప్రకారం మార్చి 31 నుండి ఏప్రిల్ 8 వరకు పట్టణంలో మాంసం విక్రయాలు నిలిచిపోనున్నాయి. చికెన్, మటన్, చేపల విక్రయాలను పూర్తిగా నిలిపివేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు.

పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, కర్రీ పాయింట్లలో మాంసాహార వంటకాలను వండటం లేదా విక్రయించడం చేయరాదని తెలిపారు. నిబంధనలను అతిక్రమించి మాంసం విక్రయాలు జరిపితే సదరు దుకాణాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని అధికారులు హెచ్చరించారు. చందాపురం ప్రాంతంలో కలుషిత నీరు లేదా ఆహారం కారణంగా డయేరియా ప్రబలుతున్నట్లు అధికారులు గుర్తించారు.

## 'నేను మళ్లీ మళ్లీ కోరుతున్నా.. లొంగిపోండి'

### మావోయిస్టు అగ్రనేత గణపతికి తెలంగాణ డీజీపీ విజ్ఞప్తి




న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): 'హింసకు భవిష్యత్తు లేదు.. శాంతికి మాత్రమే ఉంది' అంటూ మావోయిస్టు అగ్రనేతలకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మరోసారి కీలక విజ్ఞప్తి చేశారు. అజ్ఞాతంలో ఉన్న నేతలు ఆయుధాలు వీడి, గౌరవప్రదమైన జీవితాన్ని ఎంచుకోవాలని కోరుతూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు

## ఏ తప్పు చేయకపోయినా నన్ను ఇబ్బంది పెడుతున్నారు : కౌశిక్ రెడ్డి

- సీఐడీ నోటీసులపై స్పందన
- కుటుంబంపై ఒత్తిడి ఆరోపణలు
- ప్రభుత్వంపై విమర్శలు
- వెనక్కి తగ్గనని స్పష్టం
- ప్రజల కోసం పోరాటం కొనసాగింపు




## గురుకుల పాఠశాలలో దాష్టీకం..

### అన్నం సరిపోలేదన్నందుకు రాత్రంతా!?

- ప్రిన్సిపాల్ దురుసు తీరు
- విద్యార్థినిలపై దౌర్జన్యం
- మోకాళ్లపై కూర్చోబెట్టి వేధింపు
- ఆహారం లేకుండా రాత్రంతా
- తల్లిదండ్రుల ఆవేదన
- బాధ్యులపై చర్యల డిమాండ్




## శ్రీశైలం వాటర్ వివాదం

### ఏపీకి మంత్రి జూపల్లి హెచ్చరిక




న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): శ్రీశైలం జలాశయంలో నీటి నిల్వలు తగ్గినా ఆంధ్రప్రదేశ్ అక్రమంగా విద్యుత్ ఉత్పత్తి చేస్తోందని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ మా పంటలు ఎండుతుంటే మీరు ఎలా విద్యుత్ ఉత్పత్తి చేస్తారని మండిపడ్డారు. తాగడానికి కూడా నీళ్లు లేకుండా చేస్తారా అని నిలదీశారు.ఇవాళ గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన.. నీటి నిల్వలు తక్కువగా ఉంటే విద్యుత్ ఉత్పత్తి నిలిపివేయాలనే నిబంధనలు ఉన్నా ఏపీ మాత్రం అందుకు భిన్నంగా అక్రమంగా నీటిని వాడుతోందని దుయ్యబట్టారు.

# మధ్యవర్తిగా పాకిస్తాన్.. 'మాకొద్దు' అని తిరస్కరించిన ఇరాన్

## అంతర్జాతీయ వేదికపై మరోసారి గట్టి దెబ్బ!




న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): అమెరికా, ఇరాన్ మధ్య నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతలను తగ్గించడానికి మధ్యవర్తిత్వం వహిస్తామన్న పాకిస్తాన్ ప్రతిపాదనను ఇరాన్ తోసిపుచ్చింది. తమ దేశానికి, అమెరికాకు మధ్య చర్చలు జరపడానికి పాకిస్తాన్‌ను వేదికగా మార్చాలన్న ఇస్లామాబాద్ అభ్యర్థనను టెహ్రాన్ వర్గాలు అధికారికంగా నిరాకరించాయి. పాకిస్థాన్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ చేసిన చర్చల ప్రతిపాదనపై ఇరాన్ స్పందిస్తూ, తాము అమెరికాతో చర్చలు జరపడానికి ప్రస్తుతం సిద్ధంగా లేమని స్పష్టం చేసింది. ముఖ్యంగా పాకిస్తాన్ వంటి మూడవ పక్షం వేదికలపై తమకు నమ్మకం లేదని ఇరాన్ దౌత్య వర్గాలు పేర్కొన్నాయి. అనంతరం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఈ విషయంలో తనదైన శైలిలో స్పందించారు. పాకిస్తాన్ వేదికలు లేదా ఫోరమ్‌లు వారి వ్యక్తిగతమని, అమెరికా తన విదేశీ విధానాలను సొంతంగా నిర్ణయించుకుంటుందని ఆయన వ్యాఖ్యానించారు. అమెరికా ప్రయోజనాలకు భంగం కలిగించే ఏ చర్యలనైనా సహించబోమని ఆయన హెచ్చరించారు.

## రోజూ చేయి చాచాల్సిన దుస్థితి కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు

- తెలంగాణ ఆర్థిక పరిస్థితిపై వ్యాఖ్యలు
- అప్పులపై ఆధారపడుతున్న రాష్ట్రం
- కాగ్ నివేదికతో బట్టబయలు
- చెల్లించని వేల కోట్లు
- ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు
- ప్రజలను మోసం చేస్తున్నారన్న ఆరోపణలు




# తెలంగాణ పల్లెలకు కేంద్రం తీపి కబురు

# రూ.247 కోట్లతో అభివృద్ధి

- ➪ 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల అమలు
- ➪ అన్‌టైడ్ గ్రాంట్స్‌తో స్థానిక పనులకు ఊతం
- ➪ 12,600 పంచాయతీలకు ప్రత్యక్ష లాభం
- ➪ రహదారులు, కాల్వలు, దీపాలపై దృష్టి
- ➪ అభివృద్ధి పనులకే నిధుల వినియోగం
- ➪ ఇతర రాష్ట్రాలకు కూడా నిధుల కేటాయింపు
- ➪ ఖర్చులపై కఠిన నిబంధనలు అమలు
- ➪ పల్లె ప్రగతికి కొత్త ఊపు




న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు రాష్ట్రంలోని పంచాయతీరాజ్ సంస్థల బలోపేతానికి రూ. 247.94 కోట్ల నిధులను విడుదల చేస్తూ కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మొదటి విడత అన్‌టైడ్ గ్రాంట్స్ కింద ఈ నిధులను కేటాయించింది. తెలంగాణతో పాటు మరో ఐదు రాష్ట్రాలకు కలిపి మొత్తం రూ. 1,500 కోట్లకు పైగా నిధులను కేంద్రం విడుదల చేసింది.

కేంద్రం విడుదల చేసిన ఈ నిధుల ద్వారా తెలంగాణవ్యాప్తంగా ఉన్న దాదాపు 12,600 గ్రామ పంచాయతీలకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. ఇవి అన్‌టైడ్ గ్రాంట్స్ కావడంతో, స్థానిక అవసరాలకు అనుగుణంగా గ్రామ సభలు నిర్ణయించిన ప్రాధాన్యత పనులకు ఈ నిధులను ఖర్చు చేసే వెసులుబాటు ఉంటుంది. గ్రామాల్లో అంతర్గత రహదారుల నిర్మాణం, మురుగునీటి కాల్వల మరమ్మతులు, వీధి దీపాల ఏర్పాటు, శ్మశాన వాటికల నిర్వహణ వంటి మౌలిక సదుపాయాల కల్పనకు ఈ నిధులు ఊతమివ్వనున్నాయి. అయితే ఈ నిధులను కేవలం అభివృద్ధి పనులకే వాడాలని, సిబ్బంది జీతాలు లేదా కార్యాలయ నిర్వహణ ఖర్చులకు వినియోగించరాదని కేంద్రం స్పష్టమైన నిబంధనలు విధించింది.

ఈ విడతలో అత్యధికంగా మహారాష్ట్రకు రూ. 800 కోట్లు కేటాయించగా.. రాజస్థాన్‌కు రూ. 315.61 కోట్లు విడుదలయ్యాయి. ఉత్తరాఖండ్‌కు రూ. 91.31 కోట్లు, మేఘాలయకు రూ. 49.20 కోట్లు అందాయి. తెలంగాణకు కేటాయించిన రూ. 247.94 కోట్లు రాష్ట్రంలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థను పరుగులు పెట్టించేందుకు దోహదపడతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమే లక్ష్యంగా కేంద్రం ఈ గ్రాంట్లను నేరుగా స్థానిక సంస్థల ఖాతాల్లోకి మళ్లిస్తోందని చెప్పారు.

మిగతాది 2 లో

## పార్లమెంటు ముందుకు అమరావతి చట్టబద్ధత బిల్లు..

### సర్వత్రా ఉత్కంఠ




న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. అమరావతికి చట్టబద్ధత కల్పించేందుకు ఉద్దేశించిన బిల్లును కేంద్ర హోంశాఖ లోక్‌సభ బిజినెస్ జాబితాలో చేర్చింది. బుధవారం ఈ బిల్లును కేంద్ర హోంశాఖ లోక్‌సభలో ప్రవేశపెట్టనుంది. లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందిన వెంటనే రాజ్యసభకు పంపనున్నారు.

## పాకిస్థాన్‌కు 3 వేల మంది ఇండియన్స్..ఏప్రిల్‌లోనే ముహూర్తం !

- బైశాఖి ఉత్సవాల కోసం ప్రయాణం
- ఏప్రిల్ 13న బయలుదేరు
- 10 రోజుల యాత్ర ప్రణాళిక
- సిక్కుల పుణ్యక్షేత్రాల సందర్శన
- ప్రత్యేక వీసాల మంజూరు
- ద్వైపాక్షిక ఒప్పందం అమలు




## తెలంగాణను కూడా చంద్రబాబే పాలిస్తున్నారు : ఆర్ఎస్ ప్రవీణ్




న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడారు. తెలంగాణ పాలిస్తోందని రేవంత్ రెడ్డి కాదని.. చంద్రబాబు పాలిస్తున్నారని ఆరోపించారు.

KR TV మన క్రాంతి ఇది వాస్తవ పత్రిక...



# రోజూ చేయి చాచాల్సిన దుస్థితి కల్వకుంట్ల కవిత కీలక వ్యాఖ్యలు

న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): తెలంగాణ ఆర్థిక పరిస్థితి బాగోలేదని.. అప్పులో నెట్టుకొస్తోందన్న కాగ్ నివేదికగాపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, కల్వకుంట్ల కవిత స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా కీలక పోస్టు పెట్టారు.

'రాష్ట్ర రోజువారీ ఖర్చులకు ఆర్బీఐ దగ్గర చేయి చాచాల్సిన దుస్థితిలోకి తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం నెట్టేసింది.. కాగ్ 2024 - 25 నివేదిక రాష్ట్ర ఖజానా పరిస్థితిని బట్టబయలు చేసింది. ఏడాదిలో రెండు రోజులు తప్ప మిగిలిన 363 రోజులు రిజర్వ్ బ్యాంకు నుంచి వేస్ అండ్ మీన్స్ అడ్వాన్సెస్, స్పెషల్ డ్రాయింగ్ ఫెసిలిటీస్, ఓవర్ డ్రాఫ్టల పేరుతో చేబదుళ్లు చేసింది.. 2024 - 25 ఆర్థిక సంవత్సరంలో ఇలా రూ.1.30 లక్షల కోట్లు తెచ్చి సర్కారును నెట్టుకొచ్చింది. చేబదులుగా తెచ్చిన మొత్తాన్ని ఆర్థిక సంవత్సరం ముగిసేలోగా తిరిగి చెల్లించాల్సి ఉండగా.. 2025 మార్చి 31 నాటికి సుమారు రూ.6 వేల కోట్లు చెల్లించలేకపోయింది. నెలకు సుమారు రూ.12 వేల కోట్ల సొంత ఆదాయం ఉన్న మన రాష్ట్ర ఖజానాలో రోజువారీ ఖర్చులకు రూ.1.38 కోట్ల బ్యాలెన్స్ కూడా మెయింటేన్ చేయలేని స్థితికి తెలంగాణను తీసుకెళ్లింది. రూ.8.65 లక్షల కోట్ల అప్పులు తెచ్చి ఒక్కో కుటుంబంపై రూ.9 లక్షల అప్పు మోపిన కాంగ్రెస్ ప్రభుత్వం రోజువారీ ఖర్చులకు ఆర్బీఐ దగ్గర చేయి చాపుతూ ఇంకా మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రమని చెప్పడం ప్రజలను మోసం చేయడమే. ఎన్నికలకు ముందు సంపద పెంచుతాం.. దానిని పేదలకు పంచుతాం అన్న కాంగ్రెస్ నాయకుల మాటలు వట్టి డొల్ల అని కాగ్ నివేదికతో బట్టబయలు అయ్యింది' అని కవిత కీలక వ్యాఖ్యలు చేశారు.

# పాకిస్థాన్‌కు 3 వేల మంది ఇండియన్స్ ఏప్రిల్‌లోనే ముహూర్తం !

న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): ఇండియా, పాకిస్తాన్ మధ్య ఎప్పుడు ఏదో ఒక గొడవ జరుగుతూనే ఉంటుంది. ముఖ్యంగా మన భారత బార్డర్ లోకి అక్రమంగా పాకిస్తాన్ ఉగ్రవాదులు చొరబడి దాడులు చేస్తూ ఉంటారు. ఇలాంటి సంఘటనలు గతంలో చాలానే జరిగాయి. అయితే వాటిని ఇండియన్ ఆర్మీ కూడా చాలా దాటిగానే ఎదుర్కొంది. అయితే ఇలాంటి క్రమంలో 3,000 మంది భారతీయులు... పాకిస్తాన్ కు వెళ్లేందుకు సిద్ధమయ్యారు. ఏప్రిల్ మాసంలో దాదాపు 3,000 మంది భారత్ కు చెందిన సిక్కు యాత్రికులు పాకిస్తాన్ వెళ్ళబోతున్నారు.

10 రోజులు పాకిస్తాన్ లోనే

పాకిస్తాన్ పంజాబ్ ప్రావిన్స్ లో ఏప్రిల్ 10వ తేదీన బైశాఖి ఉత్సవం ప్రారంభం అవుతాయి. ఈ ఉత్సవాలు దాదాపు 15 రోజులు కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి. అయితే ఈ ఉత్సవాలలో ప్రతి ఏడాది సంప్రదాయబద్ధంగా ఇండియాకు సంబంధించిన సిక్కు యాత్రికులు పాల్గొంటారు. దీంతో పాటు ఎమినాబాద్, ఫరూఖాబాద్, నాన్ కనా సాహెబ్ లాహోర్, కర్తాపూర్ లాంటి సిక్కుల పుణ్యక్షేత్రాలను సందర్శించనున్నారు. ఈ మేరకు పాకిస్తాన్ అధికారులు కూడా అధికారిక ప్రకటన చేశారు. ద్వైపాక్షిక ఒప్పందంలో భాగంగా పాకిస్తాన్ ఏటా వీరి కోసం ప్రత్యేక జథా వీసాలు అందజేస్తోంది. కాగా ఏప్రిల్ 13వ తేదీన ఇండియా నుంచి బయలుదేరనున్న ఈ యాత్రికులు, ఏప్రిల్ 22వ తేదీ వరకు అంటే దాదాపు పది రోజుల పాటు పాకిస్తాన్ లోనే ఉంటారు.

# తెలంగాణ పల్లెలకు కేంద్రం తీపి కబురు రూ.247 కోట్లతో అభివృద్ధి

మొదటి పేజీ తరువాయి

గతంలో నిధుల వినియోగంలో జరిగిన జాప్యం, మళ్లింపు ఆరోపణల నేపథ్యంలో కేంద్రం ఇప్పుడు కఠిన నిబంధనలను అమలు చేస్తోంది. ప్రతి పైసా ఆడిట్ కావాలని, గ్రామ పంచాయతీలు తమ అభివృద్ధి ప్రణాళికలను ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించింది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ నిధులను సకాలంలో పంచాయతీలకు చేరవేసి, గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న పనులను పూర్తి చేయాలని సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు కోరుతున్నారు. పల్లె ప్రగతిలో ఈ నిధులు కీలక పాత్ర పోషించనున్నాయి. కాగా, గతేడాది డిసెంబర్‌లో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగ్గా.. పల్లెల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరాయి. దాదాపు రెండేళ్లు ప్రత్యేక అధికారుల పాలనలో గ్రామాలు ఉండగా.. పాలకవర్గం కొలువుదీరటంతో అభివృద్ధి పనులు స్పీడ్‌గా కొనసాగుతున్నాయి.

# వాహనదారులకు బిగ్ అలర్ట్.. నేటి నుంచి టోల్ ప్లాజాల వద్ద కొత్త రూల్స్




న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): ఏప్రిల్ 1వ తేదీ నుంచి దేశంలో అనేక కొత్త రూల్స్ అందుబాటులోకి రానున్నాయి. ఈ క్రమంలో నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైవే వినియోగదారుల కోసం కీలక ప్రకటన చేసింది. ఏప్రిల్ 1, 2026 దేశవ్యాప్తంగా ఉన్న అన్ని టోల్ ప్లాజాల వద్ద నగదు చెల్లింపులను పూర్తిగా నిషేధిస్తున్నట్లు స్పష్టం చేసింది. టోల్ గేట్ల వద్ద వాహనాల రద్దీని తగ్గించడానికి, ప్రయాణ సమయాన్ని ఆదా చేయడానికి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు ఫాస్టాగ్ లేని వారు నగదు రూపంలో రెట్టింపు టోల్ చెల్లించి వెళ్లే వెసులుబాటు ఉండేది.. కానీ నేటి నుంచి ఆ విధానానికి స్వస్తి పలకనున్నారు.

ఇకపై టోల్ రుసుములను కేవలం ఫాస్టాగ్, యూపీఐ ద్వారా మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. ఒకవేళ ఫాస్టాగ్ పని చేయకపోయినా లేదా బ్యాలెన్స్ లేకపోయినా, వాహనదారులు క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి యూపీఐ ద్వారా తక్షణమే చెల్లింపులు చేయవచ్చు. నగదు లావాదేవీల వల్ల జరుగుతున్న జాప్యాన్ని నివారించి, డిజిటల్ చెల్లింపులను 100 శాతం అమలు చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ మార్పులు చేపట్టింది. వాహనదారులు ప్రయాణానికి ముందే తమ ఫాస్టాగ్ వాలెట్‌ను రీఛార్జ్ చేసుకోవాలని అధికారులు సూచించారు.

# నాంపల్లిలో మిస్టరీ మిస్సింగ్



న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): కాలేజీకి వెళ్లిన ఓ యువతి అదృశ్యమైన ఘటన బేగం బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ఎస్సై మీరా కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ధూల్‌పేట్ కుమార్వాడి ప్రాంతానికి చెందిన ఎస్.రాజ్ కుమార్ కుమార్తె వైష్ణవి (18) నాంపల్లిలోని ఎంఏఎం కళాశాలలో ఓపెన్ డిగ్రీ చివరి సంవత్సరం చదువుతోంది. అయితే ఈ నెల 29 న ఉదయం తండ్రి రాజ్ కుమార్ స్వయంగా తన కుమార్తెను కళాశాల వద్ద దించి వెళ్లారు.

సాయంత్రం 5 గంటల సమయంలో ఆమెను ఇంటికి తీసుకువెళ్లడానికి తండ్రి తిరిగి కళాశాలకు రాగా, వైష్ణవి బయటకు రాలేదు. దీంతో కంగారు పడిన ఆయన లోపలికి వెళ్లి విచారించారు. ఉదయం కళాశాల గేటు వద్ద వైష్ణవిని చూశానని, అయితే ఆమె తరగతులకు హాజరు కాలేదని ఆమె స్నేహితురాలు భాగ్య తెలిపింది. బంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో బాధితురాలి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కాగా వైష్ణవి ఎరుపు రంగు డ్రెస్, ఎరుపు రంగు చున్నీ ధరించి ఉందని ఎవరికైనా సమాచారం తెలిస్తే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై తెలిపారు.

# పార్లమెంటు ముందుకు అమరావతి చట్టబద్ధత బిల్లు.. సర్వత్రా ఉత్కంఠ

మొదటి పేజీ తరువాయి

బుధ, గురు వారాల్లో ఈ బిల్లు ఉభయ సభల ఆమోదం పొందే అవకాశం ఉందని ఉన్నత స్థాయి వర్గాల సమాచారం.

రాజధానిగా శాశ్వత హోదా: విభజన చట్టంలోని కొన్ని అంశాలను సవరించడం ద్వారా అమరావతికి చట్టబద్ధత కల్పించడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. దీనివల్ల అమరావతి నిర్మాణానికి కేంద్రం నుంచి అందే నిధులు, ప్రాజెక్టులకు మరింత చట్టబద్ధమైన భరోసా లభించనుంది. గత కొంతకాలంగా ఏపీ ప్రభుత్వం కేంద్రంతో జరిపిన సంప్రదింపుల ఫలితంగానే ఈ కీలక పరిణామం చోటుచేసుకుంది.

ఉత్కంఠగా ఏపీ రాజకీయాలు: పార్లమెంటులో ఈ బిల్లు ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో సర్వత్రా ఆసక్తి నెలకొంది. అమరావతిని ఏకైక రాజధానిగా గుర్తించడంలో ఈ బిల్లు అత్యంత కీలకం కానుంది. రేపు కేంద్ర హోంశాఖ ఈ బిల్లును ప్రవేశపెట్టిన తర్వాత దీనిపై పూర్తిస్థాయి చర్చ జరగనుంది.

## శ్రీశైలం వాటర్ వివాదం ఏపీకి మంత్రి జూపల్లి హెచ్చరిక

మొదటి పేజీ తరువాయి

ఉమ్మడి రాష్ట్రంలో 2012లో ఇలాగే అక్రమంగా నీటిని తరలించుకుపోయిందని, మేం ధర్నా చేస్తాం అనే వరకు నీళ్లు దోచుకుందన్నారు. నాడు మేము హైకోర్టుకు వెళ్లడంతో హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందని గుర్తు చేశారు. నిబంధనలకు అనుగుణంగా శ్రీశైలంలో అక్రమంగా నీటిని తరలించడాన్ని ఆపాలని ఏపీ ప్రభుత్వానికి మంత్రి జూపల్లి హెచ్చరించారు.

మీరేమైనా చదువురాని వాళ్లా?: శ్రీశైలంలో తెలంగాణకు 64 శాతం వాటా ఉందని ఖమ్మం, నల్గొండ, పాలమూరు జిల్లాల రైతుల హక్కులు కాలరాస్తే ఊరుకోబోమన్నారు. ఏపీ ప్రభుత్వం అక్రమాలకు పాల్పడవద్దని హెచ్చరిస్తున్నామన్నారు. రెండు రాష్ట్రాల మధ్య నీటి కేటాయింపులు ఇంకా జరగలేదన్నారు. ఈ విషయంలో సమాచారం ఇవ్వక పోవడానికి ఏమైనా చదువురాని వారా? జీవోలు ఉన్నాక ఇంకా సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఏముందన్నారు. తెలంగాణ ఎప్పుడో విద్యుత్ ఉత్పత్తి నిలిపివేసిందని, ఏపీ చట్టప్రకారం నడుచుకోవాలన్నారు. అక్రమాలకు పాల్పడవద్దన్నారు. లేదా రైతాంగం, ప్రభుత్వం, పార్టీ సమిష్టిగా పోరాటం చేసి మా హక్కులను కాపాడుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. గత ప్రభుత్వం శ్రీశైలంలో నీటి దోపిడీ పట్టించుకోలేదని, గత ప్రభుత్వ తప్పిదాలను ఏపీ అలుసుగా తీసుకుంటోందని ధ్వజమెత్తారు.

## తెలంగాణను కూడా చంద్రబాబే పాలిస్తున్నారు : ఆర్ఎస్ ప్రవీణ్ సంచలన వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి

ఏ పాలకుల మీదైతే పోరాడి తెలంగాణ సాధించుకున్నామో మళ్లీ ఆ పాలకులే రాజ్యమేలుతున్నారని కీలక వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి నామమాత్రంగా సీఎం కుర్చీలో కూర్చుకున్నారని.. పరిపాలన మొత్తం ఆంధ్రా పాలకులకే అప్పజెప్పారని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఎవరూ మాట్లాడకూడదనే అసెంబ్లీలో హేట్ స్పీచ్ బిల్లు ప్రవేశ పెట్టారని విమర్శించారు.

కాగా, రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన విద్వేశపూరిత ప్రసంగం, నేరాల నివారణ బిల్లు సోషల్‌మీడియాను కట్టడి చేయడానికేనని స్పష్టం చేస్తున్నది. దీంతో పాటు రాజకీయ పార్టీలు, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాపైనా ప్రభావం పడే అవకాశముంది. వాట్సాప్ గ్రూపులో అడ్మిన్ ఏదైనా పోస్ట్ పెడితే సంబంధిత వ్యక్తిపై మాత్రమే చర్యలు తీసుకునే అవకాశం ఇప్పటివరకు ఉండేది. కానీ, ఈ చట్టంతో గ్రూపు సభ్యులపైనా కేసులు నమోదు చేసే అవకాశముంది.

# ఏపీ పంచాయతీరాజ్ శాఖకు 5 జాతీయ పురస్కారాలు.. దేశంలోనే ఫస్ట్

న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన పంచాయతీ పురస్కారాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అగ్రగామిగా నిలిచింది. ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ శాఖ జాతీయ స్థాయిలో మరోసారి సత్తా చాటింది. దీన్ దయాళ్ ఉపాధ్యాయ, నానాజీ దేశ్‌ముఖ్ సర్వోత్తమ్ పంచాయత్ సతత్ వికాస్ పురస్కారాల్లో భాగంగా ఏపీకి మొత్తం 5 జాతీయ అవార్డులు లభించాయి. పంచాయతీరాజ్ శాఖలో రెండు విభాగాల్లో ప్రథమ పురస్కారం, ఒక విభాగంలో ద్వితీయ పురస్కారం, మరో రెండు విభాగాల్లో తృతీయ పురస్కారం లభించాయి. రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్ లో ఏపీ దేశంలోనే ప్రథమస్థానంలో నిలిచింది. గత ప్రభుత్వ హయాంలో 24వ స్థానంలో ఉన్న ఏపీ.. నేడు దేశంలోనే తొలిస్థానానికి చేరింది. అలాగే జల్ సంచయ్ – జన్ భాగీదారిలో దేశంలోనే ఏపీ ప్రథమస్థానంలో నిలిచింది. గతేడాది కూడా ఏపీ పంచాయతీరాజ్ శాఖ పలు జాతీయ పురస్కారాలు అందుకుంది. ఆ పరంపరను కొనసాగిస్తూ ఈ ఏడాది కూడా అత్యుత్తమ పనితీరుతో జాతీయ స్థాయిలో తన స్థానాన్ని సుస్థిరం చేసుకుంది.

# నాన్ వెజ్ ప్రియులకు షాక్.. వారంరోజులు అమ్మకాలు బంద్

మొదటి పేజీ తరువాయి

మాంసం విక్రయ కేంద్రాల వద్ద అపరిశుభ్రత వల్ల వ్యాధి మరింత విస్తరించే అవకాశం ఉందన్న ముందస్తు జాగ్రత్తతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు కమిషనర్ తెలిపారు. పట్టణంలో డయేరియా నియంత్రణకు మున్సిపల్ సిబ్బంది ఇప్పటికే క్షేత్రస్థాయిలో చర్యలు చేపట్టారు. ప్రజలు కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచించారు. ఆహార పదార్థాలపై ఈగలు వాలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆరోగ్య శాఖాధికారులు సూచించారు.

# ఏ తప్పు చేయకపోయినా నన్ను ఇబ్బంది పెడుతున్నారు: కౌశిక్ రెడ్డి



న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): సీఐడీ నోటీసులపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పందించారు. ఈ మేరకు సోషల్ మీడియా(ఎక్స్) వేదికగా భావోద్వేగ పోస్టు పెట్టారు. "ఏ తప్పు చేయకపోయినా.. ఏదో ఒక విధంగా ఇబ్బంది పెట్టాలనే ఉద్దేశంతో నాకు, నా కుటుంబానికి, మా బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు సీఐడీ నోటీసులు ఇవ్వడం ఎంతో బాధ కలిగించింది. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నాననే కారణంతో ఇలా నోటీసులు ఇచ్చి బెదిరింపులకు గురిచేయడం సరికాదు. రాజకీయాలు నాపై చేయండి.. కానీ నా కుటుంబాన్ని, మా బీఆర్ఎస్ కుటుంబ సభ్యులను ఇబ్బంది పెట్టడం ఎంతవరకు న్యాయం?. రేవంత్ రెడ్డి నన్ను లక్ష్యంగా చేసుకోండి.. నాపై కేసులు పెట్టండి.. నాకు నోటీసులు ఇవ్వండి.. కానీ నా కుటుంబాన్ని ఇబ్బంది పెట్టడం మాత్రం బాధాకరం. అయినా సరే.. ఎన్ని ఇబ్బందులు పెట్టినా.. ఎన్ని నోటీసులు ఇచ్చినా.. నేను వెనక్కి తగ్గను. మీరు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు ప్రజల తరపున మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాను.. నిలదీస్తూనే ఉంటాను. ఇది నా వ్యక్తిగత పోరాటం కాదు.. ప్రజల కోసం చేసే బాధ్యత. ప్రశ్నించే గొంతును అణచలేరు.. ప్రజల కోసం నా పోరాటం కొనసాగుతూనే ఉంటుంది" అని ట్వీట్‌లో కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు.

## 'నేను మళ్లీ మళ్లీ కోరుతున్నా.. లొంగిపోండి'

### మావోయిస్టు అగ్రనేత గణపతికి తెలంగాణ డీజీపీ విజ్ఞప్తి

న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): 'హింసకు భవిష్యత్తు లేదు.. శాంతికి మాత్రమే ఉంది' అంటూ మావోయిస్టు అగ్రనేతలకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి మరోసారి కీలక విజ్ఞప్తి చేశారు. అజ్ఞాతంలో ఉన్న నేతలు ఆయుధాలు వీడి, గౌరవప్రదమైన జీవితాన్ని ఎంచుకోవాలని కోరుతూ సోషల్ మీడియా వేదికగా పోస్టు పెట్టారు. 'ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, వార్తా శేఖర్ అలియాస్ మంగ్తూ, జోడే రత్నబాయి అలియాస్ సుజాత, నక్కా సుశీల అలియాస్ రేల, రంగబోయిన భాగ్య అలియాస్ రూపి'.. వీరంతా తక్షణమే ఆయుధాలు వీడి, తమ కుటుంబాల వద్దకు తిరిగి రావాలని, రక్షణ మరియు భద్రతతో కూడిన మెరుగైన జీవితాన్ని ప్రారంభించాలని కోరారు.

721 మందికి కొత్త జీవితం: గడిచిన రెండేళ్లలో ప్రభుత్వ పునరావాస విధానంపై నమ్మకంతో 721 మంది మావోయిస్టులు లొంగిపోయి, జనజీవన స్రవంతిలో కలిసినట్లు తెలిపారు. వారంతా ఇప్పుడు ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో తమ జీవితాలను కొత్తగా నిర్మించుకుంటున్నారని పేర్కొన్నారు. లొంగిపోయే వారికి కేవలం పునరావాసం మాత్రమే కాకుండా, గౌరవం, అవకాశాలు, సంరక్షణ కల్పిస్తామని హామీ ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి అధునాతన వైద్య చికిత్సలను అందిస్తామని ప్రత్యేకంగా భరోసా ఇచ్చారు. "మీ క్షేమం మాకు ముఖ్యం. హింసను వీడి అభివృద్ధి, ప్రజాస్వామ్యం మరియు మెరుగైన రేపటి కోసం కలిసి నడుద్దాం" అని ప్రభుత్వం పిలుపునిచ్చారు.

ముగింపు: మావోయిస్టు రహిత సమాజమే లక్ష్యంగా అమిత్ షా నిర్దేశించిన డెడ్‌లైన్ ముగిసిన వేళ, తెలంగాణ ప్రభుత్వం చేసిన ఈ ప్రకటన అత్యంత ప్రాధాన్యత సంతరిం

## మధ్యవర్తిగా పాకిస్తాన్.. 'మాకొద్దు' అని తిరస్కరించిన ఇరాన్: అంతర్జాతీయ వేదికపై మరోసారి గట్టి దెబ్బ!

మొదటి పేజీ తరువాయి

పాకిస్తాన్ ఆశలు: ఆర్థిక సంక్షోభంలో ఉన్న పాకిస్తాన్, ఈ మధ్యవర్తిత్వం ద్వారా అంతర్జాతీయంగా తన పరపతిని పెంచుకోవాలని, తద్వారా అమెరికా నుండి ఆర్థిక ప్రయోజనాలు పొందాలని ఆశించింది. అయితే ఇరాన్ తిరస్కరణతో ఇస్లామాబాద్ ప్రయత్నాలకు గట్టి దెబ్బ తగిలింది. పశ్చిమ ఆసియాలో ఇరాన్ మద్దతు ఉన్న గ్రూపులు, అమెరికా దళాల మధ్య దాడులు జరుగుతున్న నేపథ్యంలో, శాంతి చర్చల ఊసే లేదని ఇరాన్ పరోక్షంగా సూచించింది. పాకిస్తాన్ తన భౌగోళిక రాజకీయ ప్రాధాన్యతను చాటుకోవాలని చూసినప్పటికీ, ఇరాన్, అమెరికా మధ్య ఉన్న అగాధం ఇంకా తగ్గలేదని ఈ పరిణామాలు స్పష్టం చేస్తున్నాయి. ప్రస్తుతానికి ఇస్లామాబాద్ వేదికగా చర్చలు జరిగే అవకాశాలు కనిపించడం లేదని విశ్లేషకులు భావిస్తున్నారు.

## హేట్ స్పీచ్ బిల్లు: జర్నలిస్టులపైనా తీవ్ర ప్రభావం!

న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం శాసనసభలో ప్రవేశపెట్టిన విద్వేషపూరిత ప్రసంగం, నేరాల నివారణ బిల్లు సోషల్‌మీడియాను కట్టడి చేయడానికేనని స్పష్టం చేస్తున్నది. దీంతో పాటు రాజకీయ పార్టీలు, పత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాపైనా ప్రభావం పడే అవకాశముంది. వాట్సాప్ గ్రూపులో అడ్మిన్ ఏదైనా పోస్ట్ పెడితే సంబంధిత వ్యక్తిపై మాత్రమే చర్యలు తీసుకునే అవకాశం ఇప్పటివరకు ఉండేది. కానీ, ఈ చట్టంతో గ్రూపు సభ్యులపైనా కేసులు నమోదు చేసే అవకాశముంది. ప్రభుత్వంపై, అధికారులపై వార్తలు రాసినా విద్వేషపూరిత నేరం కిందనే వస్తుంది. దీంతో జర్నలిస్టులపై కూడా ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయి.


బిల్లులోని కీలక అంశాలు..

'డిజిటల్, సామాజిక మాధ్యమాల్లో విద్వేశపూరిత ప్రసంగాల కారణంగా నేరాలు పెరుగుతున్నాయి. వీటి కారణంగా ప్రజాశాంతికి, సామాజిక సామరస్యానికి హాని కలిగే అవకాశముంది. మతం, కులం, లింగం, భాష, ఇతర గుర్తింపు ఆధారంగా వ్యక్తులు, సమూహాల మధ్య శత్రుత్వం, ద్వేషం, విభేదాలను ప్రోత్సహించడంతో పాటు గౌరవాన్ని దెబ్బతీసేలా ఉంటే దీనికి కారణమైన వారిని శిక్షించడంతో పాటు నివారించడానికి చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. బాధితులకు నష్టపరిహారం కూడా చెల్లించాల్సి ఉంటుంది. దీంతో పాటు ద్వేశపూరిత నేరం చేసిన వ్యక్తికి ఏడాది నుంచి ఏడేండ్ల పాటు జైలు శిక్ష.. రూ.50వేల జరిమాన విధించే అవకాశం ఉంటుంది. రెండోసారి కూడా ఇలాంటి నేరం చేస్తే రెండేండ్ల నుంచి పదేండ్ల వరకు జైలు శిక్షతో పాటు రూ.లక్ష జరిమాన విధించనున్నారు' అని చట్టంలో పేర్కొన్నారు.

# పట్టాలు తప్పిన గూడ్స్.. అడ్డంగా పడిపోయిన పాలట్యాంకర్

న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): నెల్లూరు జిల్లాలో మంగళవారం ఉదయం ఒక గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. వెంకటాచలం – మనుబోలు రైల్వే స్టేషన్ల మధ్య కొమ్మాలపూడి జంక్షన్ వద్ద ఈ ప్రమాదం చోటుచేసుకుంది. విజయవాడ నుంచి తిరుపతి వైపు వెళ్తున్న ఈ గూడ్స్ రైలులోని ఒక పాల ట్యాంకర్ వ్యాగన్ అకస్మాత్తుగా పట్టాలు తప్పి బోల్తా పడింది. పాల ట్యాంకర్ ట్రాక్‌పై అడ్డంగా పడిపోవడంతో ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు, కేవలం ఆస్తి నష్టం మాత్రమే సంభవించింది. ప్రధాన రైల్వే లైన్‌పై ట్యాంకర్ పడిపోవడంతో విజయవాడ – తిరుపతి మార్గంలో ప్రయాణించే పలు ఎక్స్‌ప్రెస్, ప్యాసింజర్ రైళ్లు వివిధ స్టేషన్లలో నిలిచిపోయాయి. ముఖ్యంగా చెన్నై, తిరుపతి వైపు వెళ్లే రైళ్లపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంది. రైల్వే అధికారులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. భారీ క్రేన్ల సహాయంతో ట్రాక్‌పై పడిపోయిన ట్యాంకర్‌ను తొలగించేందుకు రైల్వే ఇంజనీరింగ్ విభాగం కృషి చేస్తోంది. ట్రాక్ దెబ్బతినడంతో మరమ్మతులు పూర్తి చేసి, రైళ్ల రాకపోకలను పునరుద్ధరించడానికి కొన్ని గంటల సమయం పట్టే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# గురుకుల పాఠశాలలో దాష్టీకం.. అన్నం సరిపోలేదన్నందుకు రాత్రంతా!?



న్యూస్ డెస్క్, 31 మార్చి (క్రాంతి న్యూస్): 'అన్నం సరిపోలేదు ఆకలవుతుంది.. కొంచెం అన్నం పెట్టండి' అన్నందుకు ఆ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులపై తన ఆగ్రహాన్ని చూపించింది. మిర్యాలగూడ మండలంలోని శ్రీనివాస్ నగర్‌లో నిర్వహిస్తున్న దామరచర్ల బీసీ గురుకుల పాఠశాలలో సోమవారం రాత్రి భోజనం సమయంలో అన్నం సరిపోలేదు.. ఆకలి అవుతుంది.. మరికొంచెం పెట్టండని విద్యార్థినిలు రిక్వెస్ట్ చేశారు. ఒక్క మాటతోనే పాఠశాల ప్రిన్సిపాల్ విద్యార్థులపై నరసింహుడి అవతారం ఎత్తి తిట్ల దండకం చేశారు.

అంతటితో ఆగకుండా మోకాళ్లపై కూర్చోబెట్టి విద్యార్థులను వేధించారని తెలిసింది. కనీసం ఆ తర్వాత నైనా భోజనం పెట్టారంటే అది కూడా లేకుండానే ఆ రాత్రంతా ఖాళీ కడుపుతో పడుకోబెట్టారు. తల్లిలా ఆదరించాల్సిన ప్రిన్సిపాల్ విద్యార్థులను మానసిక శారీరక వేధింపులకు గురిచేస్తున్న తీరుపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనంతరం ఈ సంఘటనకు బాధ్యులైన ప్రిన్సిపాల్‌తో పాటు మిగతా వాళ్లందరిపై చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ ఘటన ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

KR TV క్రాంతి
# తెలంగాణ
epaper.krtvnews.com

## ఎస్సి ఎస్టీల శ్రేయస్సు కోసమే పౌరహక్కుల కార్యక్రమం

### దాసరి తిరుమలేష్



మోత్కూర్ మార్చ్ 31(క్రాంతి న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని ముషిపట్ల గ్రామంలో ఆర్ఐ కాసోజు రవి ఆధ్వర్యంలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా జిల్లా ఎస్సి ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ పాల్గొన్నారు ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కుల మత జాతి లింగ బేధాలు అని లేకుండా గ్రామంలోని ప్రతి ఒక్కరు కలసి ఉండాలని గ్రామంలో కులాంతర వివాహాలు చేసుకున్న వారికి ప్రభుత్వ పరంగా అందాల్సిన డబ్బులు ఆలస్యం కాకుండా వెంటనే వారికి చెక్కులు అందచేయ్యాలని ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసులల్లో బాధితులకు ఇవ్వాల్సిన పరిహారలు ప్రభుత్వం వెంటనే అందచేయ్యాలని కోరారు రాష్ట్ర కేంద్ర ప్రభుత్వలు ఎస్సి ఎస్టీలకు సంబందించి అమలు చేస్తున్న ప్రతి ఒక్క కార్యక్రమంపై అందరూ అవగాహనా చేసుకొని ముందుకు సాగాలని కోరుతూ ప్రతి ఒక్క అధికారి ఎస్సి ఎస్టీలు తమ న్యాయమైన పనులపై తమ దగ్గరకు వస్తే ఆలస్యం చెయ్యకుండా వెంటనే చెయ్యాలని, ముక్యంగా ఎస్సి ఎస్టీ కేసులల్లో ఎస్సి ఎస్టీలు రాజీలు కుదుర్చుకోవద్దు అని న్యాయపరంగానే పోరాడాలని ఎస్సి ఎస్టీలు కూడా తప్పుడు కేసులు నమోదు చెయ్యొద్దని ప్రతి ఒక్కరికి విజ్ఞప్తి చేశారు అనంతరం ఇటీవలే ఆర్ఐ గా బాధ్యతలు తీసుకొని తొలిసారి ఇట్టి కార్యక్రమం నిర్వహించిన కాసోజు రవి గారికి శుభాకాంక్షలు తెలియచేసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పైళ్ల నర్సిరెడ్డి గారు, ఎస్ఐ సతీష్, ఏపీఓ జనార్దన్ రెడ్డి,ఇాతీఱ రవీంద్ర చారి, ఏపీఎం పకీరయ్య, పంచాయతీ సెంక్రెటరీ యాదగిరి, జిపిఓ ప్రవీణ్, సీసీ భాస్కర్, ప్తుషీ అశోక్, ఎ.ాా(ట)మంజుల,ాాెె భార్గవి, ఏఎస్ఐ శ్రీనువాస్, ఉప సర్పంచ్ నోముల అంజయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మచ్చగిరి, ఎఎని దేవేంద్ర, వార్డ్ సభ్యులు కొల్లు సునీత ఎలిమినేటి నవీన్ రెడ్డి బుశిపాక శ్రీకాంత్ చెనగోని పావని బుశిపాక పద్మ, నేర్లకంటి మచ్చగిరి, బుశిపాక రమేష్, బుశిపాక నరేష్, యాదగిరి, అంజి, అశోక్, నరేష్ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత బస్సు పథకం మహిళల ఆర్థిక, సామాజిక భద్రతకు, స్వావలంబనకు భరోసా

### - జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్



సూర్యాపేట, 31 మార్చి (క్రాంతి న్యూస్): ఆర్టీసీ బస్టాండ్ లో మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సులో రూ.10వేల కోట్ల ఆదా చేసిన సందర్భంగా,జిల్లా కేంద్రంలోని కొత్త బస్ స్టాండ్ వద్ద ఆర్టీసీ అధికారులు, జిల్లా సంక్షేమ శాఖ అధికారుల ఆధ్వర్యంలో, నిర్వహించున కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.జిల్లాలో మహిళలకు అమలు చేస్తున్న ఉచిత బస్సు పథకం వల్ల భారీ స్థాయిలో ఆర్థిక ఆదా జరిగిందని తెలిపారు. 2023 డిసెంబర్లో 9న ప్రారంభమైన ఈ పథకం ద్వారా 290 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేశారని, మహిళలు, విద్యార్థులు కలిసి సుమారు రూ 10 వేల కోట్ల మేర ఆదా చేసుకున్నారని తెలిపారు. ఈ పథకం వల్ల మహిళలు, తమ రోజువారీ ప్రయాణ ఖర్చులను ఆదా చేసుకుని ఆ డబ్బును కుటుంబ అవసరాలు, విద్య, ఆరోగ్యంపై వినియోగిస్తున్నారని కలెక్టర్ వివరించారు.



ఉచిత బస్సు సదుపాయం మహిళల ఆర్థిక భద్రతకు పునాది వేస్తోందని చెప్పారు. ఉచిత బస్సు పథకం మహిళలకు ప్రభుత్వం ఇచ్చిన గొప్ప గౌరవమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఆసుపత్రులు, ఉద్యోగాలు, చిన్న వ్యాపారాల కోసం ప్రయాణించే మహిళలకు ఇది ఎంతో ఉపయుక్తంగా ఉందని తెలిపారు. బస్సు చార్జీల ఆదా కుటుంబ అవసరాలకు ఉపయోగపడు తుందని, ఈ పథకం కుటుంబాభివృద్ధికి దోహదం చేస్తోందని పేర్కొన్నారు. ఈ పథకం వల్ల మహిళలు నెలకు సగటున రూ.5,000 వరకు ఆదా చేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం మహిళల అభివృద్ధికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మహిళలకు వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని, బ్యాంకు రుణాల ద్వారా ఆర్థికంగా బలోపేతం చేస్తున్నామని అన్నారు. అనంతరం మహాలక్ష్మి ఉచితబస్సులో, ప్రతిరోజు ప్రయాణించే మహిళలను,జిల్లా కలెక్టర్ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మోరిశెట్టి నివేదిత, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, ఆర్డీవో వేణు మాధవ రావు, ఆర్టీసీ డిప్యూటీ అర్ఎం సూచరిత, అడిషనల్ డీఆర్డీవో సురేష్, సూర్యాపేట ఆర్టీసీ డిఎం సునీత, కౌన్సిలర్ అరుణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు బతికితేనే దేశం బతుకుతుంది - ప్రతి పంటకు మద్దతు ధర చట్టబద్ధం చేయాలి

### డా. స్వామినాథన్ కమిటీ సిఫారసులను వెంటనే అమలు చేయాలి

### రైతుల ఆత్మహత్యలను అరికట్టాలి

### జస్టిస్ బి. చంద్రకుమార్, ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ




వరంగల్, 31 మార్చి (క్రాంతి న్యూస్): అబ్బనికుంటలోని తెలంగాణ రైతు సంఘం కార్యాలయంలో రాష్ట్ర రైతు సంక్షేమ సమితి, తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు ఘనంగా నిర్వహించబడింది. ఈ సదస్సుకు రాష్ట్ర కన్వీనర్ సోమిడి శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. సదస్సు ప్రారంభానికి ముందు ఇటీవల మరణించిన రైతు ఉద్యమ నాయకుడు, అబ్దుల్ కలాం అవార్డు గ్రహీత కుసం రాజమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.

జస్టిస్ బి. చంద్రకుమార్ మాట్లాడుతూ దేశంలో 60% మంది వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నప్పటికీ, ఈ రంగాన్ని బలోపేతం చేయకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని విమర్శించారు. రైతుల ఆత్మహత్యలను అరికట్టేందుకు ఏర్పాటు చేసిన డా. స్వామినాథన్ కమిటీ సిఫారసులను ఇప్పటికీ అమలు చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు పెట్టుబడిపై 50% లాభంతో మద్దతు ధర ఇవ్వాలని, పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కమిటీ సూచించినా అమలు జరగడం లేదన్నారు. నకిలీ విత్తనాలు, ఎరువుల కొరత వల్ల రైతులు నష్టాల్లోకి వెళ్తున్నారని తెలిపారు. వ్యవసాయాన్ని కాపాడాలంటే రైతులు ఐక్యంగా ఉద్యమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు.

ప్రొఫెసర్ కూరపాటి వెంకటనారాయణ మాట్లాడుతూ రైతులు కష్టపడి పంటలు పండించినప్పటికీ సరైన ధరలు లేక అప్పుల్లో కూరుకుపోతున్నారని అన్నారు. విదేశీ దిగుమతులకు అనుమతులు ఇవ్వడం వల్ల దేశీయ పంటలకు సరైన ధరలు రావడం లేదని విమర్శించారు. వ్యవసాయాన్ని కార్పొరేట్ శక్తులకు అప్పగించే విధానాలు కొనసాగుతున్నాయని, రైతులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. రైతులు ఐక్యంగా పోరాటం చేస్తేనే తమ హక్కులను సాధించుకుని వ్యవసాయాన్ని కాపాడుకోవచ్చని పేర్కొన్నారు.

సదస్సు తీర్మానాలు: డా. స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేయాలి ప్రతి పంటను ప్రభుత్వమే కొనుగోలు చేసి ఎం ఎస్పి కు చట్టబద్ధత కల్పించాలివిత్తనం, విద్యుత్, మార్కెట్ చట్టాలను ఉపసంహరించాలివిత్తనాలు, ఎరువులు, పురుగు మందులను 50% సబ్సిడీతో అందించాలిఫసల్ బీమా పథకాన్ని కొనసాగించి ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వం చెల్లించాలివ్యవసాయ యంత్రాలను 75% సబ్సిడీతో అందించాలిబలవంతపు భూసేకరణ ఆపి 2013 చట్టాన్ని అమలు చేయాలిఆత్మహత్య చేసిన రైతు కుటుంబాలకు 10 లక్షల ఎక్స్‌గ్రేషియా, నెలకు 10,000 పింఛన్ ఇవ్వాలి60 ఏళ్లు పైబడిన రైతులకు నెలకు 6,000 పింఛన్ ఇవ్వాలిమహిళ రైతులకు సంఘాల్లో ప్రాధాన్యత కల్పించాలిఈ కార్యక్రమంలో సోమిడి శ్రీనివాస్, ఒడల రాజయ్య, సోమ రామ్మూర్తి, పల్నాటి మల్లేశం, వంగూరు నరసింహ, సంగతి రవి తదితర నాయకులు మరియు సుమారు 200 మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేటి నుంచి తస్మాత్ జాగ్రత్త- జిల్లా ఎస్పీ నరసింహ ఐపిఎస్

- మద్యం మత్తులో వాహనాలు నడపడం ప్రమాదం
- మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడితే జైలు శిక్షలు తప్పవు
- మొబైల్ మాట్లాడుతూ, వాహనాలు నడపవద్దు
- ప్రయాణికులను సురక్షిత గమ్యం చేర్చడం డ్రైవర్ బాధ్యత



సూర్యాపేట, 31 మార్చి (క్రాంతి న్యూస్): అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత కార్యక్రమంలో భాగంగా, సూర్యాపేట ట్రాఫిక్ పోలీసు,లు సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో,సూర్యాపేట పట్టణం కొత్త బస్టాండ్ నుండి కుడకుడ వెళ్లి రోడ్డు నందు స్థానిక ప్రజలకు, ఆటో డ్రైవర్లకు, టాక్సీ డ్రైవర్లకు రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రహదారి నియమాలు పాటిస్తూ ముందస్తు జాగ్రత్తలు పాటిస్తూ, ప్రతి ప్రయాణం సురక్షితంగా గమ్యం చేరాలని, డ్రైవర్ బాధ్యతగా ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేర్చాలని అన్నారు. వాహనాలు నడుపుతున్న, సమయంలో రోడ్డుపై ఉన్న పరిస్థితులను అంచనా వేస్తూ, కాలినడకన వెల్లు వారిని గమనిస్తూ, ముందుకు సాగాలని సూచించారు. టాక్సీ, ఆటో డ్రైవర్లు చక్కని యూనిఫామ్ ధరించాలని, వాహనానికి సంబంధించి, అన్ని అనుమతి పత్రాలు కలిగి ఉండాలని అన్నారు. వాహనాలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకూడదని, డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టి రవాణా చేయకూడదని తెలిపారు. డ్రైవర్ సెల్ఫోన్ మాట్లాడుతూ, వాహనాలు నడిపితే రోడ్డుపై, ఉన్న పరిస్థితులను అంచనా వేయలేక ప్రమాదాల బారిన పడతారని సూచించారు. మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై జిల్లా పోలీస్ శాఖ కఠిన చర్యలు తీసుకుంటుందని, జైలుకు పంపడం, వాహనాలు సీజ్ చేయడం జరుగుతుంది, ఏప్రిల్ 1వ తేదీ నుండి నిబంధనలు పటిష్టంగా అమలు చేస్తామని తెలిపారు. మద్యం తాగి వాహనాలు నడిపితే వాహనం సీజ్ చేసి కేసు నమోదు చేసి కోర్టుకు పంపడం జరుగుతుందని అన్నారు, వాహనం నడుపుతున్న,వ్యక్తికి జైలు శిక్ష జరిమానాలు తప్పవని హెచ్చరించారు. సెల్ ఫోన్ నడుపుతూ డ్రైవింగ్ చేయకూడదన్నారు. డ్రైవర్ పక్కన ప్రయాణికులను కూర్చోబెట్టవద్దని సూచించారు. ద్విచక్ర వాహనంపై ప్రయాణించేవారు హెల్మెట్, తప్పకుండా ధరించాలని కోరారు. కార్లు పెద్ద వాహనాల్లో ప్రయాణం చేసే సమయంలో,సీట్ బెల్ట్ పెట్టుకోవడం సురక్షితం, నిదానంగా వాహనాలను నడుపుతూ ప్రతి ఒక్కరు సురక్షితంగా గమ్యం చేరాలని సంతోషంగా జీవించాలని తెలిపారు.ఈ కార్యక్రమం నందు సూర్యాపేట పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, పట్టణ ఎస్ఐ లు ఏడుకొండలు, ఐలయ్య, స్థానిక పౌరులు ఆటో డ్రైవర్లు టాక్సీ డ్రైవర్లు పాల్గొన్నారు.

## వేసవి తీవ్రత దృష్ట్యా లో వోల్టేజ్ సమస్యలపై ముందుగానే దృష్టి పెట్టి పలు విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్న తోట



ఖమ్మం, 31 మార్చి (క్రాంతి న్యూస్): రానున్న వేసవి తీవ్రత దృష్ట్యా ముందుగానే ఎటువంటి లో వోల్టేజ్ సమస్యలు లేకుండా నిరంతరాయంగా డివిజన్ ప్రజలకు విద్యుత్తును అందించే ప్రయత్నంలో భాగంగా 48 వ డివిజన్ కార్పొరేటర్ తోట గోవిందమ్మ రామారావు, డివిజన్ పరిధిలోని పలు వీధులలో సంబంధిత, ప్రభుత్వ శాఖ సమన్వయంతో విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా స్థానిక బై పాస్ రోడ్, ఎం.బి గార్డెన్ జంక్షన్ వద్ద, సరి అయిన వెలుతురు లేక అనేక వాహనదారులు పడుతున్న ఇబ్బందీని, దృష్టిలో పెట్టుకొని, ఆ ప్రాంతంలో కూడా అధికారాలకు చెప్పి విద్యుత్ స్తంభాన్ని, స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, తోట గోవిందమ్మ రామరావు తెలియజేస్తూ, డివిజన్ ప్రజలకు విద్యుత్ పరంగా ఎటువంటి సమస్యలు వచ్చినా ప్రజా శ్రేయస్సు దృష్ట్యా పూర్తిస్థాయిలో పరిష్కరించే దిశగా ముందుంటామని, ఈ విషయంలో ప్రజలు కూడా మాతో సహకరించాలని వారు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 48 వ డివిజన్ బి.ఆర్. ఎస్ నాయకులు వంగాల వెంకట్, చేతి కృష్ణ, కిషన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.


## తెదేపా కార్యక్రమాలకు తన వంతు సహకారం

### విగ్రహావిష్కరణలో నూ ముందడుగు



బోనకల, 31 మార్చి (క్రాంతి న్యూస్): పార్టీ స్థాపించిన తొమ్మిది నెలలలో ఆంధ్రప్రదేశ్ (నాటి సమైక్యాంధ్ర) ప్రజల అభిమానాన్ని చూరగొని ముఖ్యమంత్రిగా ఎనలేని సేవలు అందించిన స్వర్గీయ నందమూరి తారక రామారావుపట్ల, అతను ప్రవేశపెట్టిన సంస్కరణలు, ప్రజా సంక్షేమ పథకాల పట్ల ఆ ఎన్ఆర్ఐ యువకుడికి ఎనలేని మక్కువ. మండల పరిధిలోని గోవిందాపురం (ఏ) గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ యువకుడు భాగం రాకేష్ కు ఆంధ్రుల ఆరాధ్య దైవంగా పేరొందిన స్వర్గీయ ఎన్టీఆర్ అంటే మక్కువ ఎక్కువ. నేటి వరకు అదే అభిమానాన్ని కొనసాగిస్తూ జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాలుపంచుకుంటూ పార్టీ కార్యక్రమాలకు తన వంతు ఆర్థిక సహకారం కూడా అందిస్తున్నారు. సోమవారం ఖమ్మంలో తెదేపా కార్యాలయానికి అవసరమైన సౌండ్ సిస్టం కోసం రూ,15 వేలు ఆర్థిక సాయంగా అందించారు. మూడు రోజుల క్రితం చొప్పకట్లపాలెంలో తన అభిమాన నేత ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు రూ,10 వేలు అందించారు. గతంలోనూ రాయన్నపేట, చింతకాని మండలంలోని పాతర్లపాడు గ్రామాలలో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహ ఆవిష్కరణలలోను పాల్గొని తనవంతు సహకారం అందించారు. స్వచ్ఛమైన, ఆదర్శవంతమైన రాజకీయాలకు నందమూరి తారక రామారావు నిలువెత్తు నిదర్శనమని భాగం రాకేష్ అభిప్రాయపడ్డారు.అదే స్ఫూర్తితో సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారు. స్వర్గీయ ఎన్టీఆర్ వంటి ప్రజా నాయకుల స్ఫూర్తితో యువత రాజకీయాల వైపు అడుగులు వేయాలని, నిస్వార్థమైన ప్రజాసేవకు బాటలు వేయాలని ఆయన కోరారు.

# ఎంపీలు, ఎమ్మెల్యేలు, నేతలతో చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్.. వారితో అప్రమత్తంగా ఉండాలి..!



ఏపీ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): తెలుగుదేశం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జులు, గ్రామస్థాయి కార్యకర్తలతో పార్టీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రభుత్వ కార్యక్రమాల అమలు, ప్రతిపక్షాల విమర్శలకు సమాధానం వంటి పలు అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈ నెల 29న ఘనంగా నిర్వహించామని, పార్టీకి సేవలందించిన సీనియర్ కార్యకర్తలను సత్కరించామని తెలిపారు. రాజకీయ సాధికారతను పెంపొందిస్తూ, జనాభా దామాషా ప్రకారం అన్ని వర్గాలకు పదవులు కేటాయించి సమర్థవంతమైన నాయకత్వాన్ని తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు. తాను ప్రతి పర్యటనలో కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తూ మార్గదర్శకత్వం అందిస్తున్నానని చెప్పారు.

ప్రతి నెల మొదటి తేదీన "పేదల సేవలో" కార్యక్రమం ద్వారా పింఛన్లు పంపిణీ చేస్తున్నామని, ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా పాల్గొనాలని సూచించారు చంద్రబాబు. అమరావతిని రాజధానిగా కేంద్రం చట్టబద్ధం చేయనున్న నేపథ్యంలో, ఈ విషయాన్ని గర్వంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. గత పాలకులు మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని గందరగోళానికి గురి చేశారని విమర్శించారు. రాజధాని అభివృద్ధి, పెట్టుబడుల ఆకర్షణలో ప్రస్తుతం మంచి అవకాశాలు ఉన్నాయని, అమరావతి నిర్మాణం రైతులు ఇచ్చిన భూములతోనే జరుగుతోందని స్పష్టం చేశారు. ప్రతిపక్ష వైసీపీ చేస్తున్న విమర్శలను సమర్థంగా తిప్పికొట్టాలని నాయకులకు సూచించారు.

ప్రభుత్వ పథకాలపై మాట్లాడుతూ, పీ4 పథకం కింద 10 లక్షల కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని, ఏడాదిలోనే 2 లక్షల కుటుంబాల్లో మార్పు తీసుకురాగలిగామని తెలిపారు చంద్రబాబు... ఉద్యోగులకు ప్రతి నెల మొదటి తేదీన జీతాలు చెల్లిస్తున్నామని, బకాయిలను కూడా పరిష్కరిస్తున్నామని చెప్పారు. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు. ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా 2.5 లక్షల గృహప్రవేశాలు నిర్వహించామని, 22 నెలల్లో 5.5 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేశామని తెలిపారు. టిడ్కో ఇళ్ల కోసం అడ్వాన్స్ చెల్లించిన వారికి రూ.174 కోట్లను తిరిగి చెల్లిస్తున్నామని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్ధరణకు కేంద్రం భారీగా నిధులు కేటాయించిందని, నక్కపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశామని తెలిపారు. అలాగే దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని చెప్పారు.

రాయలసీమ అభివృద్ధి, నీటి ప్రాజెక్టులపై కూడా వివరించారు చంద్రబాబు. పట్టిసీమ ప్రాజెక్ట్ ద్వారా కృష్ణా డెల్టాకు నీరు అందిస్తున్నామని, తుంగభద్ర, శ్రీశైలం ప్రాజెక్టుల పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధికి పూర్వోదయ పథకం దోహదం చేస్తుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల పట్ల ప్రజాప్రతినిధులు సత్ప్రవర్తనతో ఉండాలని, వారిని ఆప్యాయంగా కలుపుకొని ముందుకు సాగాలని సూచించారు. అలాగే నేర చరిత్ర ఉన్న వ్యక్తులు, నీతిమాలిన చర్యలకు పాల్పడేవారిపై అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని ప్రతి స్థాయిలో ఖండించాలని నాయకులకు దిశానిర్దేశం చేశారు టీడీపీ అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

# అవినీతి అధికారికి ఏడేళ్లు జైలు రూ.2 లక్షల జరిమానా



ఏపీ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): లంచం తీసుకుంటూ ఏసీబీ కి చిక్కిన అనంతపురం జిల్లా పెనుగొండ అసిస్టెంట్ ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ నాగభూషణం పై కర్నూలు ఏసీబీ కోర్టు కఠిన చర్యలకు పూనుకుంది.. కోర్టు ఆయనకు ఏడేళ్ల కఠిన జైలు శిక్ష విధించడంతో పాటు 2 లక్షల రూపాయాలు జరిమానా విధించింది. కోర్టు తీర్పులో రూ.2 లక్షల జరిమానాలో రూ.1,90,000ను బాధితుడు, అతని భార్యకు పరిహారంగా చెల్లించాలని న్యాయమూర్తి ఆదేశించారు.

కేసు వివరాల్లోకి వెళ్తే.. ఫిర్యాదుదారుడు అజ్మీత్ 2014లో ఇతర కులానికి చెందిన అనసూయమ్మను వివాహం చేసుకున్నాడు. ఈ కులాంతర వివాహం ప్రోత్సాహకంగా, 2016లో నాగభూషణం ఫిర్యాదుదారుడిని సంప్రదించి, వివాహ ప్రోత్సాహక నిధులను విడుదల చేయడానికి రూ.4,000 లంచం డిమాండ్ చేశారు. తత్ఫలితంగా, 2018 ఏప్రిల్ 27న అనంతపురంలోని గిరిజన సంక్షేమ శాఖ కార్యాలయంలో లంచం తీసుకుంటుండగా నాగభూషణాన్ని ఏసీబీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడింది. ఈ కేసులో కోర్టు సమగ్ర దర్యాప్తు, సాక్ష్యాల ఆధారంగా కఠిన తీర్పు వెలువరించింది.. అయితే, ఇది అవినీతి అధికారులపై గట్టి హెచ్చరికగా కూడా చెప్పుకోవచ్చు.. న్యాయస్థానం తీర్పు ప్రజలకు న్యాయం జరగడమే కాకుండా, భవిష్యత్తులో లంచం కంటే నేర ప్రవర్తనలను నిరోధించే దిశగా కూడా పనిచేయనుంది..

# రీల్స్ చేస్తూ బాలిక మృతిచెందిన కేసులో సంచలన ట్విస్ట్.. వెలుగులోకి కీలక అంశాలు



ఏపీ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): తిరుపతిలో 13 బాలిక రీల్స్ చేస్తూ మృతి చెందిన కేసులో సంచలన ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. మొదట అనుమానాస్పదంగా కనిపించిన ఈ ఘటనలో కొత్త కోణాలు బయటపడుతున్నాయి. సోమవారం ఆత్మహత్య చేసుకుని మృతి చెందిన బాలిక పుష్ప కేసులో పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. మొదట రీల్స్ తీసుకుంటున్న సమయంలో ప్రమాదవశాత్తు కింద పడిపోయిందని తల్లి పోలీసులకు తెలిపిన విషయం తెలిసిందే. అయితే, విచారణలో భాగంగా కుటుంబ సభ్యులను ప్రశ్నించిన పోలీసులు కీలక వివరాలను సేకరించారు. వరుసకు అన్నయ్య అయ్యే ఓ యువకుడిని పుష్ప ప్రేమిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయంపై తల్లి తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేసి, కూతురిని మందలించినట్లు తెలుస్తోంది. తల్లి మందలింపుతో తీవ్ర మనస్తాపానికి గురైన పుష్ప, ఆవేశంలో ఐదో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధారించారు. మొదట ప్రమాదవశాత్తు పడిపోయిందని చెప్పినా, ఇప్పుడు ప్రేమ వ్యవహారం కారణమనే కోణం వెలుగులోకి రావడం ఈ కేసులో కీలక మలుపుగా మారింది.

# ఏపీ సర్కార్ కీలక నిర్ణయం.. ఇక, ప్రతి నెల 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్మెంట్'



ఏపీ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): మెరుగైన ప్రజారోగ్యం కోసం అందరూ ఉద్యమంలా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ఏప్రిల్ నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వైద్యాధికారులు ప్రజల్లోకి వెళ్లాలని సూచించారు. ప్రతీ నెల 4వ శనివారం 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్మెంట్' గ్రామసభలు, హెల్త్ క్యాంపులు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సంజీవని ప్రాజెక్టుపై క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం, నారావారిపల్లెలో సమర్ధవంతంగా అమలవుతోన్న ప్రాజెక్టును జూలై కల్లా రాష్ట్రమంతటా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. వచ్చే ఏడాదిలోగా రాష్ట్రంలో 56.40 లక్షల మందికి వైద్య పరీక్షలు జరపాలనే లక్ష్యాన్ని అధికారులకు సీఎం నిర్దేశించారు.

వైద్య పరీక్షల ఫలితాలను వాట్సాప్ ద్వారా నేరుగా 48 గంటల్లో వారికి అందించాలన్నారు. అయితే, ఇందుకోసం 904 మొబైల్ మెడికల్ యూనిట్ అవసరం కానున్నాయని, రూ.162 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు వివరించగా... ముఖ్యమంత్రి చంద్రబాబు అంగీకారం తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 3.14 లక్షల మంది సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ డేటాబేస్‌లో నమోదు చేసుకున్నారని అధికారులు వివరించారు. మరో వైపు వ్యక్తిగత హెల్త్ రికార్డ్ ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా చూడాలని సీఎం ఈ సందర్భంగా అన్నారు. భవిష్యత్‌లో వైద్య ఖర్చులు తగ్గేలా సేవలు అందించగలగాలని, ప్రివెంటివ్ హెల్త్‌పై దృష్టి పెట్టాలన్నారు. యోగా, న్యూట్రిషన్, మెడిటేషన్, ప్రాణాయామం వంటివి తప్పనిసరిగా అనుసరించడం వల్ల చాలా వరకు ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం చెప్పారు. సంజీవని ప్రాజెక్టు అమలవుతున్న చిత్తూరు జిల్లాలో ప్రజారోగ్యం ఏమేరకు మెరుగయ్యిందో పరిశీలించాలని సూచించారు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు..

# ముల్లపొదల్లో వదిలేసిన పసికందుకు కొత్త జీవితం!




ఏపీ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): శ్రీకాకుళం జిల్లా పాతపట్నం మండలం బూరగాం గ్రామంలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. పుట్టిన గంటల వ్యవధిలోనే ఓ మగ శిశువును కన్నవారే నిర్దాక్షిణ్యంగా ముల్లపొదల్లో వదిలేసి వెళ్లారు. ఆ అమాయక పసిబిడ్డ ఏడుపు గ్రామాన్ని కదిలించింది. ఒక అపరిచిత మహిళ చూపిన మానవత్వంపై అందరూ ప్రశంసలు కురిపిస్తున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి..

బూరగాం గ్రామానికి చెందిన ఓ మహిళకు ముల్లపొదల వైపు నుంచి శిశువు ఏడుపు వినిపించింది. దగ్గరకు వెళ్లి చూడగా.. చీమలు కుడుతున్న పరిస్థితిలో, ఇంకా పుట్టిన వేడి కూడా తగ్గని పసికందు కనిపించాడు. ఆ దృశ్యం చూసి చలించిపోయిన ఆమె వెంటనే గ్రామస్థులకు సమాచారం అందించింది. గ్రామస్థులు వెంటనే శిశువును సమీపంలోని క్లినిక్‌కు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. చికిత్స అనంతరం ఆ పసికందు ఆరోగ్యం కుదురుకుంది.

అనంతరం గ్రామానికి చెందిన దేవకి కుటుంబం ఆ శిశువును చూసుకునేందుకు ముందుకొచ్చింది. కన్నవారు భారంగా భావించి వదిలేసిన ఆ పసికందుకు.. ఒక అపరిచిత మహిళ చూపిన మానవత్వం, దేవకి కుటుంబం తీసుకున్న నిర్ణయం పునర్జన్మనిచ్చినట్లయ్యింది. దేవకి కుటుంబంను అందరూ ప్రశంసిస్తున్నారు. మనుషుల్లో మానవత్వం ఇంకా సజీవంగానే ఉందని ఈ ఘటన మరోసారి నిరూపించింది.

# తొమ్మిదో తరగతి బాలికపై అత్యాచారం.. కడుపునొప్పితో ఆస్పత్రికెళ్తే డెలివరీ



ఏపీ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): రాష్ట్రంలోని కర్నూల్ జిల్లాలో దారుణ ఘటన వెలుగుచూసింది. రోజూ 14 ఏళ్ల బాలికను స్కూలుకు తీసుకెళ్లే ఆటోడ్రైవర్ తన స్నేహితుడితో కలిసి ఆమెపై పలుమార్లు అత్యాచారానికి పాల్పడ్డాడు. ఇద్దరూ రోజుల తరబడి లైంగిక దాడి చేయడంతో ఆమె గర్భం దాల్చింది. మార్చి 28న విద్యార్థిని అనారోగ్యానికి గురవ్వడంతో తల్లిదండ్రులు ఆస్పత్రికి తరలించారు. వైద్య పరీక్షల్లో గర్భవతి అని, నెలలు కూడా నిండాయని తేలింది. ఈ క్రమంలో సోమవారం అంటే మార్చి 30న ఆమె మగబిడ్డకు జన్మనిచ్చింది. మైనర్ బాలిక ప్రసవించడంతో ఆస్పత్రి సిబ్బంది పోలీసులకు సమాచారమిచ్చారు. జరిగిన విషయంపై పోలీసులు ఆరా తీయగా.. తనను స్కూలుకు తీసుకెళ్లే ఆటో డ్రైవర్ బోయ మహేంద్ర, మరో వ్యక్తి తెలుగు శివకుమార్ తో కలిసి లైంగికదాడికి పాల్పడినట్లు తెలిపింది. విషయం బయటికి చెప్తే చంపేస్తామని బెదిరించడంతో ఇంట్లో చెప్పలేదని వాపోయింది. కాగా.. ప్రస్తుతం బాలికను, బిడ్డను స్త్రీ శిశుసంక్షేమశాఖ అధికారుల సంరక్షణలో ఉంచారు. నిందితులపై పోక్సో కేసు నమోదు చేసిన పోలీసులు.. వారికోసం గాలిస్తున్నారు.

# ప్రజల నుంచి వినతులు స్వీకరించిన మంత్రి లోకేష్.. అండగా ఉంటామని బాధితులకు భరోసా!



ఏపీ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ 86వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రజలు, టీడీపీ కార్యకర్తలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతులు స్వీకరించారు. బ్రెయిన్ సంబంధిత వ్యాధితో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ తండ్రికి సీఎం సహాయనిధి ద్వారా వైద్యసాయం అందించి ఆదుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన ఏ.అరవింద్ మంత్రి లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం ఆర్.చంద్రంపాలెం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పాలని డి.తేజ కోరారు.

అనకాపల్లి జిల్లా మాడుగుల గ్రామంలో ఉన్న మసీదు శిథిలావస్థకు చేరుకుందని, నూతన మసీదు నిర్మాణానికి సాయం అందించాలని జామియా మసీదు కమిటీ సభ్యులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. వారసత్వంగా సంక్రమించిన తమ 0.36 ఎకరాల వ్యవసాయ భూమిని ఆన్‌లైన్లో నమోదు చేయాలని ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం, కె.బిట్రగుంటకు చెందిన మన్నేపల్లి రజని విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి.. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. అంతకుముందు సామాజిక అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు హిందూపూర్ నుంచి ప్రజారాజధాని అమరావతి వరకు 713 కి.మీల మేర సైకిల్ యాత్ర చేపట్టిన బోయ మంజునాథ్ ను పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా యాత్ర విశేషాలను అడిగి తెలుసుకున్నారు. అన్నివిధాల అండగా ఉంటానని మంత్రి లోకేష్ హామీ ఇచ్చారు.

# చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో పేలుడు.. ఎస్సై సహా నలుగురికి తీవ్రగాయాలు




ఏపీ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో పెను ప్రమాదం సంభవించింది. బయటనుంచి తీసుకొచ్చిన మందుగుండు సామగ్రిని పోలీస్ స్టేషన్‌లో పరిశీలిస్తుండగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో నలుగురు పోలీసులు తీవ్రంగా గాయపడ్డారు.

గాయపడిన వారిలో ఎస్సైతో పాటు ఇద్దరు కానిస్టేబుళ్లు, పోలీసు వాహన డ్రైవర్ ఉన్నారు. క్షతగాత్రులను వెంటనే స్థానిక ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పేలుడు ధాటికి పోలీస్ స్టేషన్‌లోని ఫర్నీచర్‌తో పాటు బయట పార్క్ చేసిన వాహనాలు కూడా దెబ్బతిన్నాయి. ఈ పేలుడు గురించి తెలియగానే సీఐ కేవీఎస్ రావు ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు.

# ఊరట్టం గ్రామంలో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం



ములుగు, 31 మార్చి (క్రాంతి న్యూస్): తాడ్వాయి మండలం ఊరట్టం గ్రామ పంచాయతీ పరిధిలో అభివృద్ధి పనులు వేగవంతమవుతున్నాయి. ఈ క్రమంలో జంపంగవాయి (కొత్తూరు) గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను మంగళవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఊరట్టం గ్రామ ఉప సర్పంచ్ కాక రంజిత్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. రహదారుల నిర్మాణం ద్వారా గ్రామ ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీతక్క యువసేన జిల్లా అధ్యక్షుడు చర్ప రవీందర్, తాడ్వాయి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గొంది సరిత, ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గజ్జల ప్రసాద్, సీనియర్ నాయకులు చర్ప చంద్రశేఖర్, మండల కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గజ్జల రాజశేఖర్, గజ్జల సంపత్, గజ్జల రాజేందర్, జాలిగపు కుమార్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రీ హెల్త్ క్యాంప్ ను నిర్వహించిన కాలనీ ప్రెసిడెంట్ బిజిలి కృష్ణ



కుత్బుల్లాపూర్, 31 మార్చి (క్రాంతి న్యూస్): సుభాష్ నగర్ డివిజన్ పరిధి సుభాష్ నగర్( ఫేస్ వన్ )లో కారుణ్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో కాలనీ ప్రెసిడెంట్ బిజిలి కృష్ణ ఆధ్వర్యంలో ఫ్రీ హెల్త్ క్యాంప్ నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సుభాష్ నగర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగిరెడ్డి, వచ్చి ప్రారంభించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి మాట్లాడుతూ ఇలా ఫ్రీ హెల్త్ క్యాంపులు నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో బిపి,షుగర్, థైరాయిడ్, ఈసీజీ, మొదలగు జనరల్ చెకప్ లు కూడా చేయించుకోవడం జరిగింది అని అన్నారు అదేవిధంగా ఎక్కువ ఎమర్జెన్సీ ఉంటే హాస్పిటల్ వారిని సంప్రదిస్తే వారికి ట్రీట్మెంట్ చేసిన దాంట్లో 50% తక్కువ రేటుతో ట్రీట్మెంట్ చేయడం జరుగుతుందని అన్నారు ఇంకా ఎవరైనా ఆరోగ్యం పరిస్థితుల వల్ల ఎవరైనా చేపించుకోకపోతే మమ్మల్ని సంప్రదించండి అని అన్నారు ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసిడెంట్ బిజిలి కృష్ణ, మాట్లాడుతూ ఈ కార్యక్రమం మా కాలనీలో పెట్టడం మాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు సుభాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ ద్వారంపూడి నాగిరెడ్డి, కాలనీ ప్రెసిడెంట్ బిజిలి కృష్ణ, రమణారెడ్డి, రాజారెడ్డి, (బి ఎస్ ఎస్ టీం ) రిషి పాండే, శ్రీరామ్, నితిన్, అమిత, కార్తీక్, రోహిత్ పాండే, గౌతమ్, అదేవిధంగా కారుణ్య హాస్పిటల్ డాక్టర్ సాయినాథ్ గౌడ్, మెడికల్ సపోర్టింగ్ మేనేజర్ మచ్చ గిరి, శ్రీకాంత్, కిరణ్, నర్సింగ్ స్టాఫ్ స్వప్న, అనూష, లత, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ విరమణ పొందిన పోలీస్, హోంగార్డ్ అధికారులను సన్మానించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం, 31 మార్చి (క్రాంతి న్యూస్): ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారుల ను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ, సుదీర్ఘ కాలంగా వివిధ విభాగాలలో భాధ్యతయుతమైన విధులు నిర్వహించి, పోలీస్ శాఖ కు ఎనలేని సేవలందించారారని పోలీస్ కమీషనర్ కొనియాడారు. విధినిర్వహణలో తోడ్పాటు అందించిన కుటుంబ సభ్యులను ఈ సందర్భంగా అభినందించారు. పదవి విరమణ చేసిన మీరు ఇకపై కుటుంబ సభ్యులతో అనందంగా వారి భావి జీవితం ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. ఉద్యోగ విరమణ పొందిన వారు. కె.కోడె త్రాచు, ఎస్.ఐ, ఎస్.కె మదార్, ఎస్.ఐ, జి.భీమా, ఎస్.ఐ, బి.పుల్లారావు, ఎస్.ఐ, వి.వి. చార్యులు, ఎ.ఎస్.ఐ, బి.హరిబాబు, ఎ.ఆర్.ఎస్.ఐ వీ.బాబు రెడ్డి, హెచ్.సి, వై.జాన్ (హోంగార్డ్), ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ ఏ.సీ.పీ నర్సయ్య, ఆర్.ఐ కామరాజు, సురేష్, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, హోంగార్డు అధ్యక్షులు బంకా శ్రీను, కంపెనీ కామాండర్ ఇ.వెంకటేశ్వర్లు, నాగరాజు డి.రమేష్, డి.రవి, సి.హెచ్ నాగరాజు, నాగరాజు పాల్గొన్నారు.

# కాటా శ్రీనివాస్ గౌడ్ వ్యాఖ్యలపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు



పటాన్ చెరు, 31 మార్చి (క్రాంతి న్యూస్): కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ చేసిన వ్యాఖ్యలపై పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. పటాన్ చెరులో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు ఆరోపణలకు కౌంటర్ ఇచ్చారు. రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి సంబంధించిన రాఘవ కన్స్ట్రక్షన్ అవినీతి అంశాన్ని పక్కనపెట్టి తమపై ఆరోపణలు చేయడం దారుణమని ఎమ్మెల్యే అన్నారు. కోకాపేటలో జరుగుతున్న కంపెనీ అవినీతి విషయంపై హరీశ్ రావు ఆధారాలతో మాట్లాడుతున్నారని, తన సోదరుడు మధుసూదన్ రెడ్డి పేరును అనవసరంగా లాగారని పేర్కొన్నారు. కాటా శ్రీనివాస్ గౌడ్ చేసిన వ్యాఖ్యలు పూర్తిగా అసత్యమని ఖండించిన ఎమ్మెల్యే, రెండుసార్లు ఎమ్మెల్యేగా ఓడిపోయిన వ్యక్తి ఇలాంటి ఆరోపణలు చేయడం తగదన్నారు. హరీశ్ రావును విమర్శించే స్థాయి కాటాకు లేదని, తన స్థాయిని మరచి మాట్లాడటం మంచిది కాదని వ్యాఖ్యానించారు. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఐదు మున్సిపాలిటీలను కోల్పోయి ప్రజల నుంచి గట్టి తీర్పు ఎదుర్కొన్నారని తెలిపారు. స్థానిక మంత్రి కుమార్తె పెళ్లి పేరుతో వసూళ్లు చేశారని, మార్కెట్ కమిటీ, దేవాదాయ శాఖ చైర్మన్ పదవుల విషయంలో కూడా డబ్బులు వసూలు చేశారని ఎమ్మెల్యే ఆరోపించారు. గ్రామ, మండల స్థాయిలో ఏజెంట్ల ద్వారా డబ్బులు సేకరించారని పేర్కొన్నారు. సర్పంచ్ టికెట్ కోసం కోట్ల రూపాయలు వసూలు చేశారని, అవినీతి కారణంగా పదవులు కోల్పోయిన విషయాలు ప్రజలకు తెలుసన్నారు. తాము 1990 నుంచి ప్రజలతోనే ఉన్నామని, ప్రజాసేవలో ముందుంటున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఎమ్మెల్యే కావడానికి వందల ఎకరాలు అమ్ముకున్నానని, మందిరాలు, చర్చిలు, మసీదులు నిర్మించామని చెప్పారు. తాను గజం భూమి కబ్జా చేశానని నిరూపిస్తే రాజకీయాలు వదులుకుంటానని సవాల్ విసిరారు. మైనింగ్ అంశంపై స్పందిస్తూ, 2010లో రాజశేఖరరెడ్డి హయాంలో క్వారీ అలాట్ మెంట్ జరిగిందని తెలిపారు. తమపై ఒకే రోజు 11 కేసులు నమోదు చేశారని, మైనింగ్ విషయంలో భారీ పెనాల్టీలు విధించారని పేర్కొన్నారు. సరైన కొలతల ప్రకారం మాత్రమే చెల్లింపులు చేస్తామని స్పష్టం చేశారు. 117 మంది రైతులకు న్యాయం చేశామని వెల్లడించారు. భూమి కబ్జా ఆరోపణలు నిరూపిస్తే రాజకీయాల నుంచి తప్పుకుంటానని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. టీఎస్ ఐపాస్ పేరుతో రైతుల భూములను అన్యాయంగా తీసుకుంటున్నారని కూడా ఆరోపించారు.

## ప్రమాదవశాత్తు అగ్నికి అహుతైన "క్రియేటివ్ ఈవెంట్స్" కార్యాలయ గోదామును సందర్శించిన బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్



కుత్బుల్లాపూర్, 31 మార్చి (క్రాంతి న్యూస్): గాజుల రామారం 125 డివిజన్ చంద్రగిరి నగర్ లో ఇటీవల విద్యుత్ షాక్ తో అగ్నికి ఆహుతైన "క్రియేటివ్ ఈవెంట్స్" గోదాము ఘటన స్థలిని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్, సందర్శించి బాధితుడు, ఈవెంట్స్ నిర్వాహకుడు వన్మాల రాకేష్ కు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై అగ్నికి ఆహుతైన గోదాములోని ఆస్తి నష్టాన్ని అంచనా వేసి బాధితుడిని ఆదుకుంటామన్నారు. బాధితుడిని పరామర్శించిన వారిలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, నవాబ్ భాయ్, ఇమ్రాన్ బేగ్, తెలంగాణ సాయి, సుంకరి చందు, మూసా ఖాన్, చెట్ల వెంకటేష్, దూలప్ప, చంద్రశేఖర్ గౌడ్, ఉపేందర్, ఆంజనేయులు, బోయిని మహేష్, సుంకరి శివ, రాములు గౌడ్, చిన్నా చౌదరి, బాబీ చౌదరి, సంగమేష్, హమీద్, శ్రవణ్, సయ్యద్ రంజాన్, ప్రసాద్, జునైద్, శివా నాయక్, గౌస్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,జనగామ వారి ఆధ్వర్యంలో పంట మార్పిడి పై అవగాహన సదస్సు




స్టేషన్ ఘనపూర్, 31 మార్చి (క్రాంతి న్యూస్): మండలంలోని తాటికొండ రైతు వేదికలో తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం,జనగామ వారి ఆధ్వర్యంలో పంట మార్పిడి పై అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్.ఆర్. విశ్వతేజ,వ్యవసాయ శాస్త్రవేత్త మాట్లాడుతూ రైతులంతా తప్పకుండా పంట మార్పిడి చేసుకోవాలని,ఒకే పంట ప్రతి సంవత్సరం వేస్తే భూసారం దెబ్బతిని,రైతుకు దిగుబడులు తగ్గి, ఖర్చు పెరుగుతుందని తెలిపారు.అలాగే రైతులు వివిధ పంటలు వేయటానికి ప్రభుత్వపరంగా ఎటువంటి ప్రోత్సాహకాలను అందిస్తే,బాగుంటుందని రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కె.చంద్రన్,వ్యవసాయ విస్తరణ అధికారి బి.స్రవంతి,ఉద్యాన విస్తరణ అధికారి టి.అనిల్,ఆర్ఈఏసి సభ్యులు ఎం.యాదగిరి,సర్పంచ్ ఎమ్.సృజన,ఆదర్శ రైతులు తదితరులు పాల్గొని వారి వారి అభిప్రాయాలను తెలియజేశారు.

## నేడు లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాల పంపిణీ

గీసుకొండ, 31 మార్చి (క్రాంతి న్యూస్): కాకతీయ మెగా టెక్స్టైల్ పార్క్‌లో నివాస స్థలాలు పొందిన లబ్ధిదారులకు ఏప్రిల్ 1 న రిజిస్ట్రేషన్ పత్రాలను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా ఈ పత్రాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమం గీసుకొండ మండలం కొనయమాకుల మెయిన్ రోడ్‌లోని పిఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో ఉదయం 9 గంటలకు నిర్వహించబడుతుంది. ఇప్పటికే రిజిస్ట్రేషన్ పూర్తి చేసిన లబ్ధిదారులు తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. గతంలో రిజిస్ట్రేషన్ కోసం పత్రాలు సమర్పించిన వారు తమ మొబైల్ నంబర్లను ఒకసారి సరిచూసుకోవాలని సూచించారు. ఇంకా అవసరమైన పత్రాలు సమర్పించని వారు ఉదయం కార్యక్రమానికి హాజరయ్యే సమయంలో తప్పనిసరిగా తీసుకురావాలని తెలిపారు.

తీసుకురావలసిన పత్రాలు:

లబ్ధిదారుడు మరియు భార్య ఆధార్ కార్డులు

లబ్ధిదారుడు మరియు భార్యకు సంబంధించిన 2 పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు

అవార్డు కాపీ – 2 సెట్‌ల జిరాక్స్ ప్రతులు

గీసుకొండ మండలానికి చెందిన లబ్ధిదారులు, సర్పంచులు, ప్రజాప్రతినిధులు,ఈ కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని నిర్వాహకులు కోరారు.

# ఏప్రిల్ 2 నుంచి గ్రామసభలు పెద్ద ఎత్తున నిర్వహించాలి



మహబూబాబాద్, 31 మార్చి (క్రాంతి న్యూస్): ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, జూన్ 2 నుంచి అమలు చేయబోతున్న కొత్త పథకాల గురించి వివరించాలి ప్రజా పాలన –ప్రజా ప్రణాళిక (99 రోజుల కార్యాచరణ ప్రణాళిక) పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ప్రజా పాలన –ప్రజా ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న గ్రామసభలను పెద్ద ఎత్తున నిర్వహించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. మంగళవారం సాయంత్రం ఆయన ప్రజాభవన్ నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమావేశంలో చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా తదితరులు పాల్గొన్నారు. గ్రామ సభలు నిర్వహించే క్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహాలో నిర్వహించేలా చర్యలు చేపట్టాలని కలెక్టర్లను డిప్యూటీ సీఎం ఆదేశించారు. మొదట ముఖ్యమంత్రి గారి సందేశం వినిపించి ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను పెద్ద ఎత్తున చదివి వినిపించాలని సూచించారు. రైతు భరోసా లబ్ధిదారుల పేర్లు, 200 యూనిట్ల విచిత విద్యుత్తు, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితాను సాధ్యమైనంతవరకు గ్రామ సభలో చదివి వినిపించాలని ఆదేశించారు. ఇప్పటివరకు ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు జూన్ 2 నుంచి అందరికీ జీవిత బీమా అమలు చేయబోతున్న విషయాన్ని వివరించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉదయం పూట అల్పాహారం ఆ కార్యక్రమంలో భాగంగా మూడు రోజులపాటు గ్లాస్ పాలు, మూడు రోజులపాటు రాగి జావా అందిస్తున్న విషయాన్ని వివరించాలన్నారు. ఇంటర్ కళాశాలల విద్యార్థులకు కొత్తగా మధ్యాహ్న భోజన పథకం అమలు చేస్తున్న విషయం అందరికీ తెలిసేలా వివరించాలన్నారు. వీటిని వివరించే క్రమంలో సాంస్కృతిక శాఖ, పౌర సంబంధాల శాఖ సహాయ సహకారాలు తీసుకోవాలన్నారు. గ్రామపంచాయతీలకు పెద్ద ఎత్తున నిధులు విడుదల చేస్తున్నాం, గ్రామాల వారిగా విడుదలైన నిధుల వివరాలను అందుబాటులో పెట్టుకుని గ్రామసభ రోజు ఆ గ్రామానికి ఎంత చేరిందో ప్రకటించాలి అన్నారు. ప్రజా పాలన కార్యక్రమాన్ని విజయవంతం అవుతున్న తీరును ఎప్పటికప్పుడు చీఫ్ సెక్రటరీ మరియు ప్రణాళికా శాఖ జిల్లా కలెక్టర్ ల నుంచి సమాచారం సేకరిస్తారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకే పరిమితం కాదు మౌలిక సదుపాయాల అభివృద్ధి, సేవా రంగాన్ని అభివృద్ధి చేస్తూ ముందుకు పోతున్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు.

# బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అడెల్లి రవీందర్ నియామకం



పటాన్ చెరు, 31 మార్చి (క్రాంతి న్యూస్): బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా అడెల్లి రవీందర్‌ను నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు ఉత్తర్వులు జారీ చేశారు. వరుసగా మూడోసారి ఈ బాధ్యతలు చేపట్టడం పట్ల అడెల్లి రవీందర్ హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు రాంచంద్రరావు, కేంద్ర మంత్రి బండి సంజయ్, ఎంపీ రఘునందన్, ఎంఎల్‌సీ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు గోదావరి తదితరులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతానని అడెల్లి రవీందర్ వెల్లడించారు.

# వేసవిలో కొబ్బరినీళ్లు, మజ్జిగ.. రెండింటిలో ఏవి ఎక్కువ మేలు చేస్తాయి..?



స్పోర్ట్స్ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): వేసవిలో వేడిని తట్టుకోవడానికి హైడ్రేషన్ అత్యంత కీలకమైన నియమంగా భావించబడుతుంది. ఉష్ణోగ్రతలు పెరిగేకొద్దీ శరీరానికి ద్రవాల అవసరం కూడా పెరుగుతుంది. బయట పనిచేసేవారే కాదు, ఎయిర్ కండిషన్ గదుల్లో పనిచేసేవారికీ సరైన హైడ్రేషన్ అవసరం ఉంటుంది. పరిశోధనల ప్రకారం తీవ్ర వేడి పరిస్థితుల్లో రోజుకు కనీసం మూడు రకాల హైడ్రేటింగ్ పానీయాలు తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు. సాంప్రదాయంగా అందుబాటులో ఉన్న కొబ్బరి నీరు, మజ్జిగ హైడ్రేషన్ కోసం ఉత్తమ ఎంపికలుగా గుర్తించబడ్డాయి. ఒకటి కొబ్బరి నుంచి వస్తే, మరొకటి పాల పదార్థం నుంచి తయారవుతుంది. అయితే ఈ రెండింటిలో దేనిని తీసుకోవడం మంచిది అనే సందేహాలు చాలా మందికి వచ్చే ఉంటాయి. ఇవి రెండూ కూడా శరీరానికి మంచివే అయినప్పటికీ ఈ రెండు పానీయాల పోషక విలువలు, వాటిని తీసుకునే సమయం ఆధారంగా శరీరానికి కలిగే లాభాలు మారుతాయని నిపుణులు తెలియజేస్తున్నారు.

కొబ్బరి నీళ్లు అయితే..

కొబ్బరి నీరు తాజాగా తీసుకుంటేనే ఎక్కువ ప్రయోజనం ఉంటుంది. దీన్ని ఎక్కువసేపు నిల్వ ఉంచడం లేదా చల్లబరచడం వల్ల దాని ప్రభావం తగ్గుతుంది. మరోవైపు మజ్జిగలో జీలకర్ర, ఉప్పు, మిరియాలు వంటి పదార్థాలు కలిపితే దాని పోషక విలువలు, రుచి మరింత మెరుగవుతాయి. కొబ్బరి నీరు తక్కువ కేలరీలతో ఉండి, పొటాషియం వంటి ఎలక్ట్రోలైట్స్ సమృద్ధిగా అందిస్తుంది. ఖాళీ కడుపుతో తీసుకుంటే ఇది శరీరాన్ని వేగంగా హైడ్రేట్ చేస్తుంది. ఇది వేడి వల్ల కోల్పోయే ద్రవాలను భర్తీ చేయడంలో సహాయపడుతుంది. మజ్జిగ శరీరానికి చల్లదనాన్ని అందించడంతో పాటు జీర్ణక్రియకు మేలు చేస్తుంది. ఇందులో లాక్టిక్ యాసిడ్ ఉండటం వల్ల ప్రోబయోటిక్ ప్రయోజనాలు లభిస్తాయి. అయితే తీపి మజ్జిగలో చక్కెర ఉండడం వల్ల కేలరీలు పెరిగే అవకాశం ఉంది. ఈ రెండు పానీయాలను సరైన సమయాల్లో తీసుకుంటే మరింత ప్రయోజనం పొందవచ్చు.

మజ్జిగ తీసుకుంటే..

భోజనం తర్వాత, ముఖ్యంగా మధ్యాహ్నం మజ్జిగ తీసుకోవడం జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. బయట నుంచి వచ్చినప్పుడు లేదా వ్యాయామం తర్వాత కొబ్బరి నీరు తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన ఎలక్ట్రోలైట్స్ అందుతాయని నిపుణులు సూచిస్తున్నారు. అంతేకాకుండా కొబ్బరి నీరు ఎనర్జీ డ్రింక్స్‌కు సమానంగా పనిచేస్తుందని కొన్ని పరిశోధనలు సూచిస్తున్నాయి. అయితే ఇది కృత్రిమ రంగులు, ప్రిజర్వేటివ్‌లు లేకుండా సహజంగా శరీరానికి శక్తిని అందిస్తుంది. రోజువారీ హైడ్రేషన్ కోసం ఈ రెండు పానీయాలను మారుస్తూ తీసుకోవడం ఉత్తమం. ప్రతి పానీయం శరీరంలో వేర్వేరు విధంగా పనిచేస్తూ అవసరమైన పోషకాలను అందిస్తుంది. ఇక వేసవిలో ఈ పానీయాలను వివిధ రకాలుగా తీసుకోవచ్చు. జీలకర్ర, పుదీనాతో మజ్జిగ తయారు చేస్తే చల్లదనంతో పాటు జీర్ణక్రియ మెరుగుపడుతుంది. కొబ్బరి నీటిలో నిమ్మరసం కలిపితే విటమిన్ సి పెరుగుతుంది. కొబ్బరి నీరు, మజ్జిగ రెండూ శరీరాన్ని హైడ్రేట్ చేయడంలో కీలక పాత్ర పోషిస్తాయి. అయితే వీటిని ఎప్పుడు, ఎలా తీసుకోవాలో తెలుసుకుని వినియోగిస్తే వేసవి వేడిని సమర్థంగా ఎదుర్కోవచ్చని వైద్యులు చెబుతున్నారు.

# భారతీయుల్లో పెరుగుతున్న నిద్రలేమి సమస్య.. జాగ్రత్తలు తీసుకోకపోతే సమస్యలు తప్పవు



స్పోర్ట్స్ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): బిజీ జీవనశైలి, కఠినమైన డెడ్‌లైన్లు, టెక్నాలజీ అధిక వినియోగం, చదువు, సామాజిక ఒత్తిళ్లు నిద్ర నాణ్యతను, పరిమాణాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ముఖ్యంగా యువతలో నిద్రలేమి సమస్య రోజురోజుకీ పెరుగుతోంది. చాలా మంది అవసరమైన నిద్రకు ప్రాధాన్యం ఇవ్వకుండా ఇతర పనులను ముందుకు తీసుకెళ్లడం వల్ల రాత్రిళ్లు ఆలస్యంగా నిద్రపోతున్నారు. ప్రపంచవ్యాప్తంగా సుమారు ప్రతి ముగ్గురిలో ఒకరికి ఇన్సోమ్నియా (నిద్రలేమి) లక్షణాలు ఉన్నాయని అధ్యయనాలు చెబుతున్నాయి. మహిళల్లో ఈ సమస్య మరింత ఎక్కువగా కనిపిస్తోంది. పురుషులలో 29% మంది నిద్రపట్టక ఇబ్బంది పడుతుంటే, మహిళల్లో అది 38% వరకు ఉంది. చిన్న సమస్యగా తీసుకునే నిద్రలేమి వాస్తవానికి పెద్ద ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. ఒక్కరోజు సరైన నిద్ర లేకపోయినా దాని ప్రభావం వెంటనే కనిపిస్తుంది. దృష్టి లోపం, ఏకాగ్రత తగ్గడం, చిరాకు, ఒత్తిడి పెరగడం, తలనొప్పులు, అలసట వంటి లక్షణాలు కనిపిస్తాయి. అంతేకాకుండా, రోడ్డు ప్రమాదాలు వంటి భద్రతా సమస్యలు కూడా పెరుగుతాయి.

అధిక బరువు, టైప్ 2 డయాబెటిస్..

దీర్ఘకాలంగా రోజుకు 7 గంటల కంటే తక్కువ నిద్రపోవడం తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారితీస్తుంది. గుండె సంబంధిత వ్యాధులు, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, హార్ట్ అటాక్, స్ట్రోక్ వంటి సమస్యలు ఎక్కువయ్యే ప్రమాదం ఉంది. నిద్ర శరీరంలోని రక్తపోటు నియంత్రణలో కీలక పాత్ర పోషిస్తుంది. అంతేకాకుండా మెటబాలిక్ సమస్యలపైనా నిద్ర ప్రభావం చూపుతుంది. ఆకలిని నియంత్రించే గ్రెలిన్, లెప్టిన్ హార్మోన్ల సమతుల్యత నిద్రపై ఆధారపడి ఉంటుంది. నిద్రలేమి వల్ల ఆకలి పెరగడం, బరువు పెరగడం, స్థూలకాయం, టైప్-2 మధుమేహం వచ్చే ప్రమాదం పెరుగుతుంది. నిద్రలేమి రోగనిరోధక శక్తిని కూడా బలహీనపరుస్తుంది. నిద్ర సమయంలో శరీరం సైటోకైన్స్ అనే పదార్థాలను ఉత్పత్తి చేస్తుంది, ఇవి ఇన్ఫెక్షన్లను ఎదుర్కొనేందుకు అవసరం. సరైన నిద్ర లేకపోతే జలుబు, ఫ్లూ వంటి వ్యాధులు సులభంగా వస్తాయి, కోలుకోవడానికి ఎక్కువ సమయం పడుతుంది.


మానసిక ఆరోగ్యంపైనా ప్రభావం..

మానసిక ఆరోగ్యంపై కూడా నిద్ర ప్రభావం గణనీయంగా ఉంటుంది. నిద్రలేమి డిప్రెషన్, ఆందోళన, బైపోలార్ డిజార్డర్ వంటి సమస్యలను పెంచుతుంది. ఇదే సమయంలో ఈ మానసిక సమస్యలు కూడా నిద్రను దెబ్బతీస్తాయి. ఇక మెదడు ఆరోగ్యానికి నిద్ర చాలా అవసరం. నిద్ర సమయంలో మెదడులోని టాక్సిన్లు, ముఖ్యంగా అల్జీమర్స్‌కు కారణమయ్యే బీటా-అమైలాయిడ్ తొలగించబడుతుంది. సరైన నిద్ర లేకపోతే ఈ ప్రక్రియ దెబ్బతిని న్యూరో డిజెనరేటివ్ వ్యాధుల ప్రమాదం పెరుగుతుంది. ప్రజల ఆరోగ్యంపైనా నిద్ర ప్రభావం ఉంది. హార్మోన్ల ఉత్పత్తి సరైన స్థాయిలో ఉండాలంటే మంచి నిద్ర అవసరం. దీర్ఘకాల నిద్రలేమి వల్ల పురుషులు, మహిళల్లో ఫెర్టిలిటీ సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. అంతేకాకుండా నిద్ర నాణ్యత తగ్గిందని గుర్తించే లక్షణాలు కూడా ఉన్నాయి. ఉదయం లేవగానే అలసటగా ఉండటం, తలనొప్పులు, చిరాకు, ఏకాగ్రత లోపం, ఆకలి పెరగడం, కళ్ల కింద నల్లటి వలయాలు, నిద్రపట్టకపోవడం, మధ్యలో మేలుకోవడం, పగటి సమయంలో అధిక నిద్ర రావడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. కనుక నిద్ర నాణ్యతను మెరుగుపరుచుకోవడం చాలా అవసరమని వైద్యులు చెబుతున్నారు.

కొన్ని సూచనలు పాటించాలి..

నిద్ర నాణ్యత మెరుగుపరచడానికి కొన్ని సులభమైన సూచనలు పాటించాలి. ప్రతిరోజూ ఒకే సమయానికి పడుకోవడం, లేవడం అలవాటు చేసుకోవాలి. గది చల్లగా, నిశ్శబ్దంగా ఉండేలా చూడాలి. పడుకునే ముందు ఒక గంటపాటు మొబైల్, టీవీ వాడకం తగ్గించాలి. రాత్రి సమయంలో ఎక్కువగా తినడం, కాఫీ, మద్యం తీసుకోవడం మానుకోవాలి. ధ్యానం, యోగా వంటి రిలాక్సేషన్ పద్ధతులు ఉపయోగపడతాయి. నియమిత వ్యాయామం కూడా నిద్రకు సహాయపడుతుంది. నిద్రను నిర్లక్ష్యం చేయడం ఆరోగ్యానికి తీవ్రమైన ప్రమాదాలను కలిగిస్తుంది. రోజువారీ పనితీరు మెరుగుపడాలంటేనే కాదు, దీర్ఘకాలిక ఆరోగ్యాన్ని కాపాడుకోవాలంటే కూడా సరైన నిద్ర చాలా అవసరమని వైద్యులు సూచిస్తున్నారు.

# బంగ్లాదేశ్ తో వివాదం...ఐపీఎల్ ఫ్యాన్స్ కు షాకిచ్చిన జియో



స్పోర్ట్స్ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): ఐపీఎల్ 2026 నేపథ్యంలో జియోస్టార్ షాకింగ్ నిర్ణయం తీసుకుంది. బంగ్లాదేశ్ లో ఐపీఎల్ ప్రసారాలకు సంబంధించి కీలక ఒప్పందాన్ని రద్దు చేసుకుంది. ఈ మేరకు బంగ్లాదేశ్ బ్రాడ్ కాస్టర్ టీ-స్పోర్ట్స్ కు లేఖ కూడా రాసింది జియోస్టార్. మొన్నటి వరకు ఐపీఎల్ పై నిషేధం విధిస్తున్నట్లు బంగ్లాదేశ్ సర్కార్ ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. అయితే ఆ దేశంలో రాజకీయ పరిస్థితులు మారిన నేపథ్యంలో ఈ నిషేధాన్ని ఎత్తివేసింది అక్కడి ప్రభుత్వం. దీంతో ఐపీఎల్ ప్రసారాలు ఎప్పటి లాగానే బంగ్లాదేశ్ లో కొనసాగుతాయని అక్కడి అభిమానులు ఎంతో సంతోషపడ్డారు. ఈ క్రమంలో జియోస్టార్ కీలక నిర్ణయం తీసుకుంది.

ఐపీఎల్ ప్రసారాలపై జియో స్టార్ట్ కీలక నిర్ణయం

బంగ్లాదేశ్ లో ప్రసారాలను కొనసాగించేందుకు వెనకడుగు వేసింది జియోస్టార్. మొన్నటి వరకు బంగ్లాదేశ్ బ్రాడ్ కాస్టర్ అయిన టీ-స్పోర్ట్స్ తో ఉన్న ఒప్పందాన్ని తాజాగా రద్దు చేసుకుని జియోస్టార్. వాస్తవానికి ఈ రెండు సంస్థల మధ్య 2027 వరకు ఒప్పందం ఉంది. కానీ ఒప్పందం ప్రకారం చెల్లింపుల విషయంలో టీ-స్పోర్ట్స్ సంస్థ దారుణంగా విఫలమైనట్టు తెలుస్తోంది. అందుకే టీ-స్పోర్ట్స్ తో ఒప్పందాన్ని రద్దు చేసుకుంటూ లేఖ రాసింది జియోస్టార్. దీంతో ఇప్పుడు బంగ్లాదేశ్ లో ఐపీఎల్ ప్రసారాలు ప్రశ్నార్థకంగా మారాయి.

## ధోనీతో విభేదాల వార్తలపై స్పందించిన రవీంద్ర జడేజా



స్పోర్ట్స్ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): ఐపీఎల్ 2026 సీజన్ ఈ నెల 28 ప్రారంభం అయిన విషయం తెలిసిందే. అయితే ఈ సీజన్ లో ఎంతో మంది కీలక ప్లేయర్లు పాత జట్లను వదిలి కొత్త జట్లకు వెళ్లాల్సి వచ్చింది. వారిలో రవీంద్ర జడేజా కూడా ఉన్నారు. ఎన్నో ఏళ్లుగా చెన్నై తరపున ఆడిన ఆయన యాజమాన్యం నిర్ణయంతో రాజస్థాన్ జట్టులోకి వెళ్లాల్సి వచ్చింది. ఈ క్రమంలో చెన్నై సూపర్ కింగ్స్ నిర్వహించిన పాత- కొత్త ఆటగాళ్ల రీయూనియన్ వేడుకలో రవీంద్ర జడేజా, ఎంఎస్ ధోనీ ఒకరితో ఒకరు మాట్లాడుకోకపోవడం సోషల్ మీడియాలో పెద్ద చర్చకు దారితీసింది. వీరిద్దరి మధ్య మళ్ళీ 'కోల్డ్ వార్' మొదలైందని, విభేదాలు ఉన్నాయని వార్తలు వస్తున్నాయి. అటువంటి వర్తాలపై జడేజా తాజాగా స్పందించారు. తామిద్దరం మాట్లాడుకోకపోవడానికి కారణం కేవలం సాంకేతిక ఇబ్బందులు, రద్దీ మాత్రమే తప్ప, తమ మధ్య ఎలాంటి మనస్పర్థలు లేవని ఆయన స్పష్టం చేశారు.

ఆ రీయూనియన్‌కు వెళ్లే ముందే 'మహీ భాయ్' ఎక్కడున్నారో కనుక్కుందామని ఫోన్ చేశానని, కానీ ఆ సమయంలో ఆయన ఫోన్ స్విచాఫ్ వచ్చిందని జడేజా వివరించారు. వేదిక వద్ద కూడా విపరీతమైన రద్దీ ఉండటం, వేర్వేరు కార్యక్రమాల్లో బిజీగా ఉండటం వల్ల మాట్లాడుకునే అవకాశం దక్కలేదని తెలిపారు. ధోనీ తనకు ఎప్పుడూ గురువు, మార్గదర్శి అని, ఇలాంటి చిన్న విషయాలను పెద్దవి చేయవద్దని ఆయన అభిమానులను కోరారు. గతంలో 2022లో విభేదాలు వచ్చాయన్న వార్తలకు 2023 ఫైనల్ విజయంతోనే తెరపడిందని ఈ సందర్భంగా రవీంద్ర జడేజా గుర్తు చేశారు.

# బీజేపీలో చేరిన టెన్నిస్ లెజెండ్ లియాండర్ పేస్



స్పోర్ట్స్ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): భారతీయ టెన్నిస్ క్రీడాకారుడు, లెజెండరీ ప్లేయర్ లియాండర్ పేస్.. మంగళవారం భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ పార్టీ సీనియర్ నేతలు, కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు సమక్షంలో లియాండర్ పార్టీలో చేరారు. పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పేస్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. కొన్ని రోజుల క్రితం బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్‌ను కోల్‌కతాలో పేస్ కలిశారు.దీంతో టెన్నిస్ స్టార్ బీజేపీలో చేరుతారన్న ఊహాగానాలు వినిపించాయి. 2021లో లియాండర్ పేస్ తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2022 గోవా ఎన్నికల్లో అతను ఆ పార్టీ తరపున ప్రచారం నిర్వహించాడు. కానీ పేస్ ఆ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పోటీపడలేదు.

బీజేపీలో చేరిన తర్వాత పేస్ మాట్లాడారు. తన జీవితంలోని 40 ఏళ్ల పాటు దేశానికి ఆడానని, అనేక టోర్నీల్లో దేశానికి ప్రాతినిధ్యం వహించానని, డేవిస్ కప్, ఒలింపిక్స్‌లో ఆడి తనకు, తన కుటుంబానికి, దేశానికి గౌరవాన్ని తీసుకువచ్చినట్లు చెప్పారు. ఇప్పుడు కొత్త ఫీల్డ్‌లోకి ఎంటర్ అవుతున్నానని, తన సోదరులు తనకు బాధ్యతను అప్పగించారని, ఈ దేశానికి, యువతకు సేవ చేయాలని ఉందన్నారు. ప్రజాసేవ బాధ్యతలు అప్పగించిన ప్రధాని మోదీ, మంత్రి అమిత్ షా, నతిన్ నబిన్‌లకు ఆయన థ్యాంక్స్ చెప్పారు.

# ప్రతి ఎమ్మెల్యేకు మూడు ఐపీఎల్ టిక్కెట్లు- డికే శివ కుమార్



స్పోర్ట్స్ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): ఐపీఎల్ టోర్నమెంట్ ప్రారంభమైన నేపథ్యంలో టికెట్ల పంచాయతీ కర్ణాటకలో చోటు చేసుకుంది. ఈ టోర్నమెంట్ ప్రారంభం నుంచే తమకు ఉచితంగా ఫ్యామిలీ టికెట్లు కావాలని కర్ణాటక కాంగ్రెస్ ఎమ్మెల్యేలు మొండి పట్టు పట్టారు. తాము వీఐపీలమని.. చిన్నస్వామి స్టేడియంలో మ్యాచ్ లు జరిగితే కచ్చితంగా నాలుగు టికెట్లు ఇవ్వాల్సిందేనని ప్రెస్ మీట్లు పెట్టి రచ్చ రచ్చ చేశారు. అయితే దీనిపై స్వయంగా కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ రంగంలోకి దిగారు.

చివరకు ఐపీఎల్ మ్యాచ్‌లకు మూడు టికెట్లు ఇస్తామని డీకే శివకుమార్ చెప్పడంతో శాంతించారు ఎమ్మెల్యేలు. అలాగే అంతర్జాతీయ మ్యాచ్‌లకు రెండు, రిక్వెస్ట్ మేరకు మరో రెండు టికెట్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఈ మేరకు మీడియాకు వివరాలు వెల్లడించారు డిప్యూటీ సీఎం శివకుమార్. అయితే, ఈ పంచాయతీ నేపథ్యంలో నెటిజెన్స్ సీరియస్ అవుతున్నారు. ఐపీఎల్ టికెట్లపై పెట్టిన శ్రద్ధలో సగం సమస్యలపై పెట్టుంటే.. పరిస్థితి మరోలా ఉండేదని చురకలు అంటిస్తున్నారు. ఇలాంటి పంచాయతీల కోసమే రాష్ట్ర ప్రజలు మీకు ఓటేసి గెలిపించారా? అంటూ విమర్శలు చేస్తున్నారు. కాగా ఐపీఎల్ మార్చి 28వ తేదీన ప్రారంభం కాగా, ఇప్పటికే మూడు మ్యాచ్ లు పూర్తి అయ్యాయి.

# పారా ఆర్చర్ ఆఫ్ ది ఇయర్‌గా శీతల్



స్పోర్ట్స్ న్యూస్, 31 మార్చి (క్రాంతి న్యూస్): భారత యువ పారా ఆర్చర్ శీతల్ దేవీకి అరుదైన గుర్తింపు దక్కింది. 19 ఏండ్ల ఈ జమ్మూకశ్మీర్ అమ్మాయి 2025 సంవత్సరానికి గాను 'పారా ఆర్చర్ ఆఫ్ ది ఇయర్'గా ఎంపికైనట్టు వరల్డ్ ఆర్చరీ ప్రకటించింది. నిరుడు గ్వాంగ్జులో జరిగిన వరల్డ్ పారా ఆర్చరీ చాంపియన్‌షిప్‌లో స్వర్ణం గెలిచిన మొదటి మహిళా ఆర్మ్‌లెస్ (చేతుల్లేని) ఆర్చర్‌గా రికార్డులకెక్కిన ఆమె నిలకడగా రాణిస్తుండటంతో వరల్డ్ ఆర్చరీ శీతల్‌కు ఈ అవార్డును ప్రకటించింది.

వరల్డ్ చాంపియన్‌లో స్వర్ణమే గాక శీతల్.. పారిస్ పారాలింపిక్స్‌లో మిక్స్‌డ్ టీమ్ ఈవెంట్‌లో కాంస్యం, వరల్డ్ చాంపియన్‌షిప్‌లోనే మహిళల టీమ్ సిల్వర్, మిక్స్‌డ్ టీమ్ కాంస్యంతో సత్తాచాటింది. ఇక 'ఆర్చర్ ఆఫ్ ది ఇయర్'గా టర్కీకి చెందిన ఎమిర్హన్ హేసీ ఎంపికైంది.

KR TV క్రాంతి
బుధవారం 01 ఏప్రిల్ 2026

# సినిమా న్యూస్

epaper.krtvnews.com

## 'కథనార్' ట్రైలర్ రిలీజ్




టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్ స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో ఈ సినిమాను రూపొందిస్తున్నట్లు మేకర్స్ చెబుతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి.

ఇక అనుష్క ఫ్యాన్స్ మాత్రం ఈ సినిమాపై భారీ ఆశలు పెట్టుకున్నారు. 'బాహుబలి' తరహాలోనే మరోసారి బలమైన పాత్రలో ఆమె కనిపించనుందని ట్రైలర్ సంకేతాలు ఇస్తోంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఈ ట్రైలర్‌కు మంచి స్పందన లభిస్తోంది. ఇటీవల వరుసగా వచ్చిన సినిమాలు ఆశించిన ఫలితాలు ఇవ్వకపోయినా, 'కథనార్'తో అనుష్క మళ్లీ బలంగా కంబ్యాక్ ఇవ్వాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఈ చిత్రం విడుదలైన తర్వాత ఆమె కెరీర్‌కు మళ్లీ ఊపిరి పోస్తుందా? అన్నది ఆసక్తికరంగా మారింది.

## ప్రభాస్ స్పీడ్‌కు ఇండస్ట్రీ షాక్!



ప్రస్తుతం స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమాని రిలీజ్ చేయడానికే భారీగా శ్రమిస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన పని తీరుతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఒకేసారి రెండు సినిమాలు చేయడమే కష్టమైన ఈ రోజుల్లో, ప్రభాస్ ఏకకాలంలో మూడు భారీ ప్రాజెక్టులను నిర్వహిస్తూ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారారు. ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', 'ఫౌజీ', 'కల్కి 2' వంటి మూడు భారీ బడ్జెట్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలు భిన్నమైన కథాంశాలు, వేర్వేరు పాత్రలతో తెరకెక్కుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకేసారి షూటింగ్‌లలో పాల్గొనడం పెద్ద సవాలే. రెండు మూడు నెలలుగా 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్‌లలో నిరంతరం పాల్గొంటున్న ప్రభాస్, ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్‌కు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటివరకు ఆయన లేకుండా తీసిన సన్నివేశాలను పూర్తి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇక నుంచి ప్రభాస్‌తో కూడిన షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

ప్రస్తుతం స్టార్ హీరోలు ఏడాదికి ఒక సినిమాని రిలీజ్ చేయడానికే భారీగా శ్రమిస్తున్న సమయంలో, పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ మాత్రం తన పని తీరుతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంటున్నారు. ఒకేసారి రెండు సినిమాలు చేయడమే కష్టమైన ఈ రోజుల్లో, ప్రభాస్ ఏకకాలంలో మూడు భారీ ప్రాజెక్టులను నిర్వహిస్తూ ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారారు. ప్రస్తుతం ప్రభాస్ 'స్పిరిట్', 'ఫౌజీ', 'కల్కి 2' వంటి మూడు భారీ బడ్జెట్ చిత్రాల్లో నటిస్తున్నారు. ఈ మూడు సినిమాలు భిన్నమైన కథాంశాలు, వేర్వేరు పాత్రలతో తెరకెక్కుతున్నాయి. అలాంటి పరిస్థితుల్లో ఒకేసారి షూటింగ్‌లలో పాల్గొనడం పెద్ద సవాలే. రెండు మూడు నెలలుగా 'ఫౌజీ', 'స్పిరిట్' షూటింగ్‌లలో నిరంతరం పాల్గొంటున్న ప్రభాస్, ఇప్పుడు 'కల్కి 2' షూటింగ్‌కు కూడా రెడీ అవుతున్నారు. ఇప్పటివరకు ఆయన లేకుండా తీసిన సన్నివేశాలను పూర్తి చేసిన దర్శకుడు నాగ్ అశ్విన్, ఇక నుంచి ప్రభాస్‌తో కూడిన షూటింగ్‌ను ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు.

మూడు సినిమాలు ఒకేసారి చేయడం వల్ల ప్రభాస్ షెడ్యూల్ మరింత బిజీగా మారనుంది. రాత్రింబవళ్లు షూటింగ్‌లతో గడపాల్సి వస్తోంది. ప్రతి సినిమాలో వేర్వేరు లుక్స్, బాడీ లాంగ్వేజ్ అవసరం కావడంతో పాత్రల మధ్య తేడాను కచ్చితంగా చూపించాల్సిన బాధ్యత కూడా ఉంది. ప్రభాస్ పనితీరు ఆయన ప్రొఫెషనల్ కమిట్‌మెంట్‌ను స్పష్టంగా చూపిస్తోంది. గతంలో కూడా 'సలార్', 'కల్కి 2898', 'ఆదిపురుష్' వంటి సినిమాలను ఒకేసారి బ్యాలెన్స్ చేసిన అనుభవం ఆయనకు ఉంది. అయితే ఇప్పుడు పరిస్థితులు మరింత కఠినంగా ఉండటంతో ఆయనపై ఒత్తిడి కూడా పెరిగింది. ప్రస్తుతం పాన్ ఇండియా స్థాయిలో ఉన్న చాలా మంది స్టార్ హీరోలు ఒకేసారి ఒక్క ప్రాజెక్ట్‌పైనే దృష్టి సారిస్తుంటే, ప్రభాస్ మాత్రం తన పని వేగంతో అందరికీ స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

మూడు సినిమాలను సమాంతరంగా నిర్వహిస్తూ, ప్రతి ప్రాజెక్ట్‌కు న్యాయం చేయడం ద్వారా ఆయన ప్రత్యేకతను మరోసారి నిరూపిస్తున్నారు. ప్రస్తుతం ప్రభాస్ చేస్తున్న ఈ మల్టీ-ప్రాజెక్ట్ వర్క్ స్టైల్ ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారింది. ఒకేసారి మూడు భారీ సినిమాలు చేయడం చిన్న విషయం కాదని, ఇది ఆయన అంకితభావానికి నిదర్శనమని సినీ వర్గాలు ప్రశంసిస్తున్నాయి.




## లైఫ్ ఇచ్చిన హొంబలేకే షాకిచ్చిన రిషబ్ శెట్టి

కన్నడ చిత్ర పరిశ్రమలో సెన్సేషనల్ హీరోగా పేరు తెచ్చుకున్న రిషబ్ శెట్టి, ప్రస్తుతం తన వ్యక్తిగత నిర్ణయాలతో సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారారు. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో హీరో, హీరోయిన్స్ ఒకరినొకరు ఫాలో అవ్వడం సహజం, కానీ రిషబ్ శెట్టి తన ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో వరుసగా తోటి నటీనటులను, నిర్మాణ సంస్థలను అన్‌ఫాలో చేయడం ఇప్పుడు పెద్ద చర్చకు దారితీసింది. ముఖ్యంగా 'కాంతార' సినిమాతో తనకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టిన హోంబలే ఫిల్మ్స్ సంస్థను, అలాగే ఆ చిత్రం హీరోయిన్ రుక్మిణి వసంత్‌ను ఆయన అన్‌ఫాలో చేయడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అంతటితో ఆగకుండా, తన ప్రాణ స్నేహితుడు రాజ్ బి శెట్టిని కూడా జాబితా నుంచి తొలగించారు.

మొన్నటి వరకు హోంబలే అధినేత విజయ్ కిరగందూర్‌ను ఫాలో అయిన రిషబ్, ఇప్పుడు ఆయనను కూడా అన్‌ఫాలో చేయడంతో.. ఆ నిర్మాణ సంస్థతో రిషబ్‌కు గట్టి విభేదాలు ఉన్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో వార్తలు గుప్పుమంటున్నాయి. ప్రస్తుతం ఆయన కేవలం తన భార్య ప్రగతి శెట్టి, తన సొంత బ్యానర్ రిషబ్ శెట్టి ఫిల్మ్స్, తన సేవా సంస్థ రిషబ్ శెట్టి ఫౌండేషన్ ఖాతాలను మాత్రమే ఫాలో అవుతున్నారు. వ్యక్తిగత విషయాలు పక్కన పెడితే, వృత్తిపరంగా రిషబ్ శెట్టి కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉంది. టాలీవుడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ ప్రతిష్టాత్మకంగా తెరకెక్కిస్తున్న 'జై హనుమాన్' చిత్రంలో ఆయన ఒక పవర్‌ఫుల్ పాత్రలో కనిపించబోతున్నారు. దీంతో పాటుగా భారతీయ వీర పుత్రుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ జీవిత కథ ఆధారంగా రూపొందుతున్న 'ది ప్రైడ్ ఆఫ్ భారత్' సినిమాలోనూ ఆయన నటిస్తున్నారు. ఈ భారీ ప్రాజెక్టులతో రిషబ్ శెట్టి పాన్ ఇండియా స్థాయిలో మరోసారి తన సత్తా చాటడానికి సిద్ధమవుతున్నారు.

## NTRNeel ప్రాజెక్ట్ నుండి

### తప్పుకున్న మలయాళ స్టార్.. ఎందుకంటే?




మలయాళ స్టార్ హీరో టొవినో థామస్ నటిస్తున్న భారీ బడ్జెట్ మూవీ 'పల్లిచట్టంబి'. ఈ చిత్రాన్ని వరల్డ్ వైడ్ ఫిలింస్, సి క్యూబ్ బ్రోస్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్స్‌పై నౌఫల్, బ్రిజీష్, చాణుక్య చైతన్య చరణ్ నిర్మిస్తున్నారు. డిజో జోస్ ఆంటోనీ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో కయదు లోహర్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాపై పాన్ ఇండియా స్థాయిలో హై ఎక్స్‌పెక్టేషన్స్ క్రియేట్ కాగా.. ఏప్రిల్ 10న హిందీ, తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. తాజాగా ఈ సినిమా గ్రాండ్ రిలీజ్ ప్రెస్ మీట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించగా.. షాకింగ్ కామెంట్స్ చేశారు టొవినో థామస్. 'నేను ఒకే సమయంలో ఒక సినిమా మాత్రమే చేయాలనే సూత్రాన్ని పాటిస్తాను. అలాగే ఒకే సినిమా కోసం ఏడాదికి మించి సమయం కేటాయించలేను. ఒక సినిమా షెడ్యూల్ నుండి మరొక సినిమా షెడ్యూల్‌కు మారుతూ పనిచేయడం నాకు సాధ్యం కాదు.. అందుకే నేను ప్రస్తుతం తెలుగు సినిమాలు చేయడం లేదు. నేను నా మలయాళ సినిమాలను మాత్రమే కొనసాగిస్తాను' అని తెలిపారు. దీంతో ఎన్టీఆర్ నీల్ ప్రాజెక్ట్ నుంచి టొవినో థామస్ తప్పుకున్నట్లు క్లారిటీ వచ్చింది.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, ######, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com